

# నేటిధాత్రి ®

తెలుగు వార్తా పత్రిక

22ND ANNIVERSARY

వసంతాల ఆక్షరోద్యమం 2004-2026

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

TQRCG

గురువారం 28-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 54 రూ॥ 6.00





# పల్లపు వస్తే మా బతుకులు చల్లగా ఉంటాయి

ఎక్స్‌క్లూజివ్ నేటిధాత్రి exclusive

## ఈ సారి పల్లపు గోవర్ధన్‌ను గెలిపించుకుంటాం

## తెలంగాణ ఉద్యమ కారుడు

## ఇండిపెండెంట్ గా నిలుచున్నా ఎమ్మెల్యే చేసుకుంటాం


చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- ఖైరతాబాద్ లో ఎవరిని కదలించినా వినిపిస్తున్న మాట
- పల్లపు గోవర్ధన్ మీద ప్రజలకున్న ప్రేమ కు నిదర్శనం
- ఇంటింటికి, గల్లీ గల్లీకి అభిమానులున్నారు.
- పేదల నాయకుడుగా పేరు పల్లపు సంపాదించుకున్నారు.



- ఎవరికి ఆపద ఉందని తెలిసినా అక్కడికి వాలిపోతారు.
- వారికి అండగా వుంటారు.. ఆదుకుంటున్నారు.
- రాజకీయాలలోకి రాకముందు నుంచే సామజిక బాధ్యతలు నిర్వహించారు.
- భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితిలో 20 ఏళ్లుగా కీలక భూమిక పోషిస్తున్నారు.
- బీసీ సామజిక వర్గం నుంచి ఎదిగి, పేదల కష్టాలు తెలిసిన నాయకుడు.
- అవకాశాల కోసం ఏనాడూ ఎదురు చూడని నాయకుడు.
- తెలంగాణ కోసం హైదరాబాద్ లో పోరాటం చేసిన నాయకుడు.
- తెలంగాణ కోసం నగరంలో ఎవరూ ముందుకు రాని సమయంలో కొట్లాడిన నాయకుడు.
- ఖైరతాబాద్ అంటేనే పేదల బస్తీలు, సమస్యలకు నిలయాలు.
- ఖైరతాబాద్ లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు.
- ప్రజలే ఈ సారి ఎన్నికల బరిలో నిలవాలని కోరుతున్నారు.
- పదవులు వుంటే తప్ప ఖైరతాబాద్ లో ప్రజల్లోకి రాని నాయకులున్నారు.
- పదవులు లేకుంటే ప్రజల ముఖం చూడని నాయకులు పెరిగిపోయారు.
- రాజకీయాలు తప్ప ప్రజా సమస్యలు వారికి పట్టవు.
- ఇప్పటి వరకు ఏ పదవి లేకపోయినా జనం మధ్యలో ఉండే ఏకైక నాయకుడు పల్లపు గోవర్ధన్.
- అందుకే ప్రజలే స్వచ్ఛందంగా రమ్మని కోరుతున్నారు.
- మేమే గెలిపించుకుంటామని చెబుతున్నారు.
- ఇప్పటి దాక ప్రజా ప్రతినిధులు అయిన వారు చేసిందేమి లేదు.
- ఖైరతాబాద్ సమస్యలు తీర్చింది లేదు.
- ఆధిపత్య రాజకీయాలు తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోలేదు.

హైదరాబాద్, నేటిధాత్రి:

ప్రజలే ఒక నాయకుడిని కోరుకుంటే, ప్రజల మధ్య వుండే ఆ నాయకుడే మాకు ఎమ్మెల్యే కావాలని చెబుతున్నారంటే ఆ నాయకుడి మీద ఆ ప్రజలకు వున్న ప్రేమ ఎంత గొప్పదో అర్ధమౌతోంది. ఆ నాయకుడు మాకు అండగా వుంటే మా బతుకులు చల్లగా వుంటాయిని అనుకుంటున్నారంటే ప్రజలంటే ఆ నాయకుడికి ఎంత ప్రేమో తెలిసిపోతోంది. ఇలా ప్రజలు ఓ నాయకుడిని కోరుకోడం అంటే సమాన్యమైన విషయం కాదు. అందరు నాయకులు ఇలా ప్రజల ప్రేమను పొందలేరు. కాని ప్రజల ప్రేమతో, ప్రజా సేవలు చేస్తూ, వారి చేత మా నాయకుడు అని గర్వంగా చెప్పబడుతున్న ఏకైక వ్యక్తి పల్లపు గోవర్ధన్. ఈ పేరు ఖైరతబాద్ నియోజకవర్గం తెలియని వారు వుండరు. ఆయన కలవని వారు వుండరు. ఆయనకు అభిమాని కాని వారు ఎవ్వరూ లేరు. అంతగా ప్రజల్లో మమేకమైన ఏకైక నాయకుడు పల్లపు గోవర్ధన్. ప్రజలంటే ఆయనకు ప్రాణం. పేద ప్రజల అభ్యున్నతే ఆయన లక్ష్యం. పేదల కోసం ఎంత దూరమైనా వెళ్తారు. పేదల కోసం ఏమైనా చేస్తారు. ప్రజలు ఆపదలో వున్నారని తెలిస్తే అర్ధ రాత్రి కూడా వారి వద్దకు చేరుకుంటారు. ఆపదలో వున్నవారిని ఆదుకుంటారు. వారికి అండగా నిలుస్తారు. వారి జీవితాల్లో మళ్లీ వెలుగులు నింపుతారు. అలా ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందిస్తారు. వారికి వద్దకు చేరుకుంటారు. సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తుంటారు. అవి వ్యక్తిగత సమస్యలైనా, ప్రాంత సమస్యలైనా సరే అవి పూర్తి చేసే దాకా అక్కడి నుంచి కదలరు. అంతగా ప్రజలకు చేరువై, వారి జీవితాల్లో ఒకడైపోయిన నాయకుడు పల్లపు గోవర్ధన్. వ్యక్తిగతంగా ఆయన వివాద రహితుడు. ప్రజల్లో నాలుకలా వుండే నాయకుడు. అంతే కాదు పార్టీలకతీతంగా ఆయనను అందరూ అభిమానిస్తుంటారు. అజాత శత్రువుగా కొనియాడుతుంటారు. సహజంగా రాజకీయ నాయకులు అంటే ఇతర నాయకులపై విమర్శలు చేస్తుంటారు. ఆరోపణలు గుప్పిస్తుంటారు. కాని పల్లపు గోవర్ధన్ మాత్రం తన సేవ తాను చేసుకుంటూ వెళ్తుంటారు. ప్రజల గుర్తింపులో ముందుంటారు. అందుకే ఆయనంటే అందరూ అభిమానిస్తుంటారు. పదవుల కోసం ఆయన ఏనాడు పాకులాడలేదు. ప్రజా సేవకు ఏ పదవి అక్కర్లేదనుకుంటూ సాగిపోయే నాయకుడు. అలాంటి నాయకుడే ప్రజలకు కావాలి. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడే ప్రజలు కోరుకునేది. ఇప్పటి వరకు ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎంతో మంది నాయకులను చూశారు. వారిని ఆదరించారు. గెలిపించారు. కాని ప్రజలు ఆశించినంతగా పనిచేసిన నాయకులు లేరు. ఏ పదవి లేకున్నా, పల్లపు గోవర్ధన్ చేసిన సేవలో పదవుల్లో వున్న వారు కూడా చేయలేదు. పదవులు వున్నా, జనం సమస్యలు తీర్చలేదు. అందుకే ఖైరతాబాద్‌లో ప్రజలకు ఏ సమస్య వున్నా ముందు పల్లపు గోవర్ధన్ తలుపే తడతారు. వారి సమస్యలు చెప్పుకుంటారు. అవి వ్యక్తిగత సమస్యలైనా, నియోజకవర్గ సమస్యలైనా ముందు ఆయనకు వినిపిస్తారు. అలా ప్రజల్లో ఒకడిగా, ప్రజలకు తానొక్కడి కనిపిస్తున్న ఏకైక నాయకుడు పల్లపు గోవర్ధన్. ఖైరతాబాద్‌లో మేమే నాయకులమని చెప్పుకొని రాజకీయం చేస్తున్నవారు చాలా మంది వున్నారు. కాని వాళ్లు ప్రజా సమస్యల కోసం ముందుకు రారు. ప్రజా సమస్యలు పట్టించుకోరు. కేవలం ఎన్నికల రాజకీయాలు, గెలుపోటములు మాత్రమే చూసుకుంటారు. ఎన్నికల ముందు రావడం, ప్రజలకు మాయ మాటలు చెప్పడం తప్ప ఇతర నాయకులు చేసిందేమీ లేదు. అందుకే ప్రజలు పల్లపు గోవర్ధన్‌ను నమ్ముకుంటారు. సమస్యల పరిష్కారానికి పల్లపు ఇంటి వైపు చూస్తారు. అందుకే ఈసారి పల్లపు గోవర్ధన్ కోసం తామే కదుతామని ప్రజలు చెబుతున్నారు. ఆయన చల్లని చూపులు వుంటే చాలని అనుకుంటున్నారు. పల్లపు తమ నాయకుడైతే తమ జీవితాల్లో వెలుగులు నిండుతాయిని ఆశిస్తున్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా ప్రస్తుతం పదవుల్లో వున్న నాయకులు పట్టించుకోలేదని ప్రజలే అంటున్నారు.

ఖైరతాబాద్ నియోజకవర్గంలో ప్రధానంగా మూడు పార్టీలు బలంగా వున్నాయి. ఆ పార్టీల నాయకులున్నారు. కాని ఆ పార్టీలకన్నా, ఆ నాయకులన్నా ప్రజా సేవల పల్లపు గోవర్ధన్ మాత్రమే ముందున్నారు. ప్రజల గుండెల్లో వున్నారు. తామంతా కలిసి పల్లపు గోవర్ధన్‌ను ఇండిపెండెంటుగా నిలబెట్టి గెలిపించుకుంటామంటున్నారు. ఇలా ప్రజలే స్వచ్ఛందంగా ముందుకొచ్చేంత అభిమానాన్ని పల్లపు గోవర్ధన్ సంపాదించుకున్నారు. ఖైరతాబాద్‌లో ఎవరిని కదలించినా ఇదే మాట చెబుతున్నారు. మా నాయకుడు పల్లపు గోవర్ధనే అని అంటున్నారు. ఇది పల్లపు గోవర్ధన్ మీద ప్రజలకు వున్న నమ్మకానికి నిదర్శనం. ఎందుకంటే ఖైరతాబాద్ నియోకజకవర్గంలో ఇంటింటికీ, గల్లీగల్లీకి పల్లపు గోవర్ధన్ అభిమానులున్నారు. పేదల నాయకుడిగా, సేవకుడిగా ఆయన పల్లపు గోవర్ధన్ పేరు సంపాదించుకున్నారు. గత 20 వసంతాలుగా ఆయన ప్రజల్లో వుంటున్నారు. ప్రజలకు సేవ చేస్తున్నారు. అనేక సామాజిక బాద్యతలు నిర్వర్తిస్తున్నారు. పైగా గత ఇరవై ఏళ్లుగా భాగ్యనగర్ ఉత్సవ సమితిలోకీలక భూమిక పోషిస్తున్నారు. అలా కూడా ఆయన అందరికీ సుపరిచిమైపోయారు. ముఖ్యంగా ఖైరతాబాద్‌లో బిసి సామాజిక వర్గం నుంచి పేదల బాగోగులు చూస్తున్న ఏకైక నేత. బిసి సామాజిక వర్గం నుంచి బలమైన నాయకుడిగా ఎదిగారు. తెలంగాణ ఉద్యమ కారుడు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమం ఉదృతంగా సాగుతున్న రోజుల్లో కూడా హైదరాబాద్‌లో పెద్దగా స్పందన కనిపించేది కాదు. ఆ సమయంలో జై తెలంగాణ అని నినదించిన ఏకైక నాయకుడు. ఇప్పుడు ప్రజా ప్రతినిధిగా వున్న నాయకుడు కూడా ఏనాడు జై తెలంగాణ అనలేదు. తెలంగాణ ఆకాంక్షను వ్యక్తం చేయలేదు. తెలంగాణ కావాలని కోరలేదు. అలాంటి నాయకులు ఎంతో మంది వున్నారు. కాని తెలంగాణ నడి గడ్డ నుంచి జై తెలంగాణ అని ఎలుగెత్తి చాటిన ఖైరతాబాద్ నాయకుడు పల్లపు గోవర్ధన్. ఖైతరాబాద్ అంటేనే పేదల బస్తీలు ఎక్కువ. పేదల సంఖ్య ఎక్కువ. ఆ కాలనీల్లో సమస్యలు ఎప్పటి నుంచో తిష్ట వేసుకొని వున్నాయి. వాటిని పరిష్కంచాలన్న సోయి ఇప్పటి ప్రజా ప్రతినిధులకు లేదు. ఆ సమస్యలు తీర్చుతామంటూ ప్రతిసారి ఎన్నికల్లో చెప్పడం గెలవడం. గెలిచిన తర్వాత మర్చిపోవడం నాయకు లకు అలవాటైపోయింది. అందుకే ఖైరతాబాద్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి పల్లపు గోవర్ధన్ గెలిస్తే తప్ప పూర్తి కావన్న అభిప్రాయాన్ని ప్రజలే వ్యక్తం చేస్తున్నారు. ఈసారి ఎట్టిపరిస్ధితుల్లో తామే పల్లపు గోవర్ధన్‌ను నిలబెట్టుకొని గెలిపించుకుం టామంటున్నారు. అంతలా ప్రజల ప్రేమాభిమానాలు ఒక నాయకుడు సొంతం చేసుకోవడం ఆ ప్రాంతానికే గర్వకారణమని చెప్పక తప్పదు. సమస్యల మీద పోరాటం, వాటి పరిష్కారంతోపాటు నిత్యం ప్రజల్లో వుంటూ సేవ చేసే పల్లపు గోవర్ధన్ వల్లనే ఖైరతాబాద్ అభివృద్దిలో దూసుకుపోతుందని ప్రజలు బలంగా నమ్ముతున్నారు. నిజంగా అలాంటి సామాజిక స్పృహ వున్న నాయకుడు, సేవ చేసే హృదయం వున్న పల్లపు గోవర్ధన్ గెలవాలని ప్రత్యర్ధిపార్టీల నాయకులు పైకి చెప్పకపోయినా, లోపల మాత్రం కోరుకుంటారు. రాజకీయంగా ఎలాంటి విభేదాలున్నా, వ్యక్తిగతంగా మాత్రం అందరితో కలుపుగోలుగా వుంటూ, స్నేహపూర్వక వాతావరణంలోనే రాజకీయాలు సాగాలని కోరుకునే పల్లపు వైపు ప్రజలే కాదు, ప్రత్యర్ధి పార్టీల అభిమానం వుందన్న సంగతి అందరికీ తెలుసు.





# నేటిధాత్రి

22nd ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



గురువారం 28-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 54 రూ॥ 6.00







# డీకే శివకుమార్ సీఎం అని ముందే చెప్పిన నేటిధాత్రి

- డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు అప్పగించాలని కేంద్ర నాయకత్వం ఏకగ్రీవ నిర్ణయం

## కర్ణాటకలో నాయకత్వ మార్పుపై వేగంగా కసరత్తు

- సిద్ధరామయ్య రాజీనామాపై ఉత్కంఠ
- డీకే ప్రమాణస్వీకారం ఎప్పుడన్న దానిపై ఆసక్తి
- రాజ్యసభ రేసులో ముగ్గురు కీలక నేతలు
- మూడు రాజ్యసభ సీట్లు కాంగ్రెస్ ఖాతాలోకి?
- కొత్త మంత్రివర్గంలో ముగ్గురు డిప్యూటీ సీఎంల ఫార్ములా
- కాంగ్రెస్‌లో కొత్త రాజకీయ సమీకరణాలకు రంగం సిద్ధం
- కర్ణాటక రాజకీయాల్లో కీలక మలుపు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

న్యూఢిల్లీ: కర్ణాటకలో నాయకత్వ మార్పిడి సజావుగా పూర్తి చేసేందుకు కేంద్ర నాయకత్వం గట్టి కసరత్తే చేస్తోంది. ఇందులో భాగంగా సీఎం సిద్ధరామయ్య సేవలను కేంద్ర స్థాయిలో ఉపయోగించునేందుకు వీలుగా ఆయనను రాజ్యసభకు పంపాలని పట్టుదలగా ఉంది. అయితే ఆలోచించుకునేందుకు తనకు కొంత సమయం ఇవ్వాలని సిద్ధరామయ్య కోరినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

### కొత్త సీఎం ప్రమాణస్వీకారం ఎప్పుడు?

డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు అప్పగించాలని కేంద్ర నాయకత్వం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడంతో సిద్ధరామయ్య ఎప్పుడు రాజీనామా చేస్తారు? డీకే ఎప్పటిలోగా ప్రమాణస్వీకారం చేస్తారనే అంశాలు ఆసక్తిరకంగా మారాయి. ఇందులో రెండు ఆప్షన్లు ఉన్నట్టు చెబుతున్నారు. ఒక ఆప్షన్ ప్రకారం ఈనెల 28న కానీ 29న కానీ సిద్ధరామయ్య తన రాజీనామా పత్రాన్ని గవర్నర్‌కు అందజేసే అవకాశం ఉంది. అదే జరిగితే ఈవారం చివర్లో (30వ తేదీ) డీకే కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేయవచ్చు. రెండో ఆప్షన్ ప్రకారం సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకునే విషయంలో జాప్యం తలెత్తవచ్చు. అదే జరిగితే జూన్ 18న రాజ్యసభ ఎన్నికలు జరిగిన తర్వాతే సిద్ధరామయ్య రాజీనామా చేయడం, డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టడం జరుగుతుంది.

### రాజ్యసభ రేసులో ముగ్గురు

కర్ణాటక నుంచి 4 రాజ్యసభ సీట్లకు ఎన్నికల జరగాల్సి ఉండగా, సంఖ్యాబలం ఆధారంగా 3 సీట్లను కాంగ్రెస్ సునాయాసంగా గెలుచుకుంటుంది. సిద్ధరామయ్యకు ఒక రాజ్యసభ సీటును కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే ఆఫర్ ఇచ్చింది. రెండో సీటులో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పోటీ చేసే అవకాశం ఉంది. ఖర్గే ప్రస్తుతం కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆయన పదవీకాలం త్వరలో ముగియనుంది. కాగా, మూడో రాజ్యసభ సీటు డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేశ్‌కు కేటాయించే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాల సమాచారం.

### ముగ్గురు డిప్యూటీ సీఎంలు

కాగా, కొత్త మంత్రివర్గంలో కనీసం ముగ్గురు డిప్యూటీ సీఎంలు ఉండాలని, తద్వారా 'పవర్ బ్యాలెన్స్'కు వీలుంటుందని సిద్ధరామయ్య వర్గం ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. డీకే శివకుమార్ చేతిలో ప్రస్తుతం ఉన్న కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్ష పదవిని కూడా ఆ వర్గం కోరుతున్నట్టు చెబుతున్నారు.



# స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

- మిత్రపక్షాలతో సఖ్యతతో మెలగాలి
- మహానాడులో చంద్రబాబు పిలుపు

అమరావతి, నేటిధాత్రి:

స్థానిక ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని తెదేపా అధినేత చంద్రబాబు ఆదేశించారు. ఏ ఎన్నికలైనా గెలుపే ప్రధానమని స్పష్టం చేశారు. గెలుపే ధ్యేయంగా నేతలు, కార్యకర్తలు పని చేయాలని, ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగాలన్నారు.

ఎవరూ ఇగోలకు వెళ్లొద్దని చంద్రబాబు హితవు పలికారు. మిత్రపక్షాలతో సఖ్యతతో, సమన్వయంతో ముందుకు వెళ్దామని దిశానిర్దేశం చేశారు.

2024 ఎన్నికల్లో సాధించిన విజయాన్ని మళ్లీ పునరావృతం చేసేలా అందరం మమేకం అవుదామని అన్నారు. స్పెషల్ రివిజన్‌లో భాగంగా ఓట్ల నమోదు విషయంలో నాయకులు, కేడర్ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

తెలుగుదేశం పార్టీ బలం కేడరేనని చంద్రబాబు పేర్కొన్నారు. ఏదైనా పార్టీ ఫస్ట్, కేడరే ముందని తెలిపారు. నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఇక్కడ చదువుకున్న, శిక్షణ పొందిన నాయకులే అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తుచేశారు. సోషల్ రీ-ఇంజినీరింగ్ చేయడమే పార్టీ విధానమని తెలిపారు. అందరికీ అవకాశాలు కల్పించడమే పార్టీ లక్ష్యమని చెప్పారు. పార్టీ అధినేతగా, పార్టీ కుటుంబ సభ్యులైన కార్యకర్తల సాధికారత కోసం నిరంతరం పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ప్రధాని మోదీతో సీఎం విజయ్ భేటీ

- రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సీఎం వినతి
- పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ఢిల్లీలో నిర్వహిస్తున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారం కలుసుకున్నారు. ఇద్దరు నేతలు దాదాపు 25 నిమిషాల పాటు సమావేశమయ్యారు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ప్రధాని మోదీతో భేటీలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం. తొలుత ఢిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్, అనంతరం ప్రధానమంత్రి కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన ప్రధాని మోదీతో సమావేశం కావడం ఇదే తొలిసారి. ఈ భేటీలో తమిళనాడుకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తమిళనాడుకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయం, రాష్ట్ర అభివృద్ధి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. అనంతరం ఇరువురు నేతలు సమావేశమైన సందర్భంగా తీసిన ఫొటోలను ప్రధానమంత్రి కార్యాలయం 'ఎక్స్' వేదికగా పంచుకుంది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని తమిళనాడు ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపై కూడా ప్రధానితో చర్చించినట్లు తెలిపింది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధింపులకు గురిచేయడం వంటి ఘటనలు పెరుగుతున్నాయనే అంశంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు వెల్లడించింది. ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపింది. మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా కేంద్రాన్ని అభ్యర్థించినట్లు పేర్కొంది. అనంతరం ఆయన తమిళనాడు హౌస్‌కు చేరుకోగా గౌరవ వందనంతో స్వాగతం లభించింది. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ ఢిల్లీకి రావడం ఇదే మొదటిసారి. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లను కూడా కలుసుకోనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను కూడా సమావేశం కానున్నట్లు సమాచారం.

# సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది

## టీడీపీ పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్నీ అద్భుతాలే

- పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం
- దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ టీడీపీ
- మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తాం
- 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం
- మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత
- ఈ మహానాడు మహిళలకు అంకితం
- 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు
- మహానాడు మోడల్ మారిందే తప్ప.. విధానం మారలేదు
- వైసీపీ హయాంలో అణచివేతలను ఎదుర్కొని నిలబడ్డాం
- మహానాడు ప్రారంభోపన్యాసంలో టీడీపీ అధినేత చంద్రబాబు

అమరావతి, నేటిధాత్రి:

విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం పార్టీ నాంది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్నీ అద్భుతాలేనని.. ప్రతి అడుగు సంచలనమేనని పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1875 క్లస్టర్ల వేదికగా ఈసారి మహానాడు జరుగుతోందని తెలిపారు. లక్షలాది మంది కార్యకర్తలు తొలిరోజే అదరగొట్టారని ప్రశంసించారు. పశ్చిమాసియా యుద్ధ వాతావరణం నేపథ్యంలో మహానాడును వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. "సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు" అనే సిద్ధాంతంతో 44 ఏళ్ల క్రితం పుట్టిన పార్టీ తెలుగుదేశమని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను టీడీపీ పరిచయం చేసిందని చెప్పారు. జెండర్ ఈక్వాలిటీ, సామాజిక న్యాయం అంశాలపై టీడీపీ నిరంతరం పోరాడిందని పేర్కొన్నారు.



జాతీయ జెండా దేశానికి గౌరవమైతే.. పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసమని చంద్రబాబు అన్నారు. సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు నాంది తెలుగుదేశమేనని స్పష్టం చేశారు దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ టీడీపీ అని కొనియాడారు. జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన ఏకైక ప్రాంతీయ పార్టీ తమదేనని గుర్తుచేశారు. మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తామని ధీమా వ్యక్తం చేశారు. కూడు, గూడు, నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా నిరంతర పోరాటం చేస్తోందన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని చెప్పారు. ఆడబిడ్డలకు ఆర్థిక, సామాజిక గౌరవం కల్పిస్తున్నామని, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. గంజాయి, డ్రగ్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్లు వంటి ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తున్నాయని, 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ముందుకు వెళ్తున్నాం" అని చంద్రబాబు పేర్కొన్నారు. వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గినా.. కార్యకర్తల్లో జోష్ ఏమాత్రం తగ్గలేదన్నారు. మహానాడు విధానం మారలేదని, మోడల్ మాత్రమే మారిందని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలపై దాడులు, అక్రమ కేసులు, అరెస్టులు జరిగినా.. కార్యకర్తలు వెనకడుగు వేయలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# టీ-ఫైబర్ ప్రాజెక్టుపై కీలక సమీక్ష

- కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ కనెక్టివిటీని మరింత విస్తరించే లక్ష్యంతో అమలు చేస్తున్న టీ-ఫైబర్ ప్రాజెక్టుపై కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో కేంద్ర కమ్యూనికేషన్స్ మరియు అభివృద్ధి సంబంధిత అంశాలపై కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చలు జరిపారు.

ఈ సమావేశంలో రాష్ట్రంలో టీ-ఫైబర్ ప్రాజెక్టు పురోగతి, గ్రామీణ ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్ సేవల విస్తరణ, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతం, ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా అందించే అంశాలపై ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం.



టీ-ఫైబర్ ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించడం, విద్య, వైద్యం, ఈ-గవర్నెన్స్, డిజిటల్ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది.

ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి. అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ డి. అనుదీప్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

టీ-ఫైబర్ ప్రాజెక్టు రాష్ట్ర డిజిటల్ అభివృద్ధికి కీలకంగా మారుతుందని, పట్టణాలు-గ్రామాల మధ్య డిజిటల్ అంతరాన్ని తగ్గించడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# గొడ్డలి పార్టీ కుట్రలను తిప్పికొట్టాలి: లోకేశ్

అమరావతి, నేటిధాత్రి:

గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పుడూ గమనిస్తూ ఉండాలని, జగన్ అండ్ కో డీఎస్సీపై చేసే కుట్రలను తిప్పికొట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. వైసీపీ అధినేతపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన ఆయన, సొంత తల్లిని, చెల్లిని మెడపట్టి గెంటేసిన చరిత్ర వారిదేనని ఆరోపించారు.

బుధవారం మంగళగిరిలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ, వైఎస్ వివేకానంద రెడ్డి హత్య ఘటనను ప్రస్తావిస్తూ వైసీపీని "గొడ్డలి పార్టీ"గా అభివర్ణించారు. డీఎస్సీ నియామకాలను అడ్డుకోవాలని వైసీపీ నేతలు ప్రయత్నించారని ఆరోపించారు.

"నీది పదో తరగతి పేపర్ లీక్ చేసిన చరిత్ర.. నాది స్టాన్‌ఫర్డ్‌లో చదివిన చరిత్ర.. రెండూ ఒకటే కాదు బ్రదర్" అంటూ విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం ఉపాధ్యాయులను




సింగపూర్‌కు పంపి శిక్షణ కల్పిస్తే, వైసీపీ పాలనలో మద్యం దుకాణాల వద్ద విధులు పెట్టారని అన్నారు. టీడీపీ సంస్కరణలపై మాట్లాడుతూ, జిల్లా నుంచి పార్లమెంటరీ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేశామని చెప్పారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించాలని పార్టీ నేతలకు సూచించారు.

శాంతిభద్రతల అంశంలో తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రతిపక్షాలకు కూడా నిరసన కార్యక్రమాలకు అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. ఎక్కడా గేట్లకు తాళాలు వేయలేదని వ్యాఖ్యానించారు.

అలాగే రాష్ట్ర అభివృద్ధిపై మాట్లాడిన లోకేశ్, విశాఖ ఉక్కు, రైల్వే జోన్ వంటి అంశాలు డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. కర్నూలుకు హైకోర్టు బెంచ్, రాయలసీమకు గ్రీన్‌ఫీల్డ్ జెట్ పరిశ్రమలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. "ఏపీలో నమో అంటే నాయుడు--మోదీ జోడీ" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

# అట్టహాసంగా టీడీపీ మహానాడు ప్రారంభం

అమరావతి, నేటిధాత్రి:

తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు-2026 వేడుకలు అమరావతిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకుని మహానాడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. టీడీపీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు ఘన నివాళులు అర్పించారు. ఈసారి మహానాడును పూర్తిగా సాంకేతికత ఆధారంగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్లను పార్టీ కేంద్ర కార్యాలయంతో అనుసంధానం చేశారు. ప్రతి క్లస్టర్‌లో భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి కార్యకర్తలకు ప్రత్యక్ష ప్రసారాన్ని అందుబాటులో ఉంచారు. ఈ ఏడాది మహానాడును ప్రత్యేకంగా "స్త్రీ శక్తి" థీమ్‌తో నిర్వహిస్తున్నారు. మహిళా సాధికారత, పార్టీ నిర్మాణంలో మహిళల పాత్ర, సామాజిక సేవలో వారి భాగస్వామ్యంపై



ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. "కార్యకర్తే అధినేత", "యువగళం", "పేదల సేవలో టీడీపీ" వంటి అంశాలపై కూడా కీలక చర్చలు జరుగనున్నాయి. మహానాడులో మొత్తం 10 కీలక తీర్మానాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ, రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులు, పలువురు సీనియర్ నేతలు కార్యక్రమానికి హాజరయ్యారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభలను పార్టీ శ్రేణులు "పసుపు పండుగ"గా అభివర్ణిస్తున్నాయి.



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



గురువారం 28-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 54 రూ॥ 6.00

# అక్షర ప్రగతి పథంలో నేటిధాత్రి




పదునైన అక్షరం, చైతన్యవంతమైన భావం ఈ సమాజానికి అవసరమని, కలం, కాగితం చేత పట్టుకొని **"నేటిధాత్రి"** పత్రిక ప్రయాణం ప్రారంభించి **"22 వసంతాలు".**

తెలంగాణా ఉద్యమాన్ని తన భుజాల మీద మోస్తూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. ఉద్యమం కోసం "నేటిధాత్రి" తనకు తాను సర్వస్వం త్యాగం చేసింది.

తెలంగాణా కోసం, ఆత్మ గౌరవం కోసం, తెలంగాణ ఆస్తిత్వం కోసం "నేటిధాత్రి" అక్షర పోరాటం ముందుండి చేసింది. ఇప్పుడు తెలంగాణ వికాసం కోసం సాగుతోంది. ప్రజా గొంతుకై నిటారుగా నిలబడుతోంది.

అందుకు "నేటిధాత్రి" కోసం ఎందరో **ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహితులు, సమాజ సేవకులు, మేధావులు, వ్యాపారులు, అధికారులు** ఇలా అన్ని రంగాలకు చెందిన సేవాతత్పరులు చేయూతనందిస్తూ వచ్చారు. వాళ్లందరికీ అక్షరాభివందనాలు, కృతజ్ఞతలు.

ఈ మీ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని "నేటిధాత్రి" పత్రిక **22 వసంతాల** సందర్భంగా మీ అందరి సహాయ, సహకారాలతో మరింత ముందుకు సాగేలా ఆశీర్వదించాలని...

అక్షర వేడుకతో...



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
CEO, నేటిధాత్రి9 TV
డైరెక్టర్, ధాత్రి గ్రూప్స్

మీ
**కట్టా రాఘవేందర్ రావు**
చీఫ్ ఎడిటర్ - నేటిధాత్రి
CEO, ధాత్రి గ్రూప్స్

# అంధకారంలో "ఆఖరి చితిమంట"..!









- సెల్‌ఫోన్ వెలుతురులో అంత్యక్రియలు
- పోతన నగర్ హిందూ శ్మశాన వాటిక దయనీయ స్థితిపై ప్రజల ఆగ్రహం

నేటిధాత్రి, వరంగల్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ పోతన నగర్ హిందూ శ్మశాన వాటిక దయనీయ పరిస్థితుల్లో ఉందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని పాలకులు చెప్పుకుంటున్నా... ప్రజలకు అత్యవసరమైన శ్మశాన వాటికలో మాత్రం కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది.

## మున్సిపల్ కార్యాలయం పక్కనే ఇదే పరిస్థితా..?

జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే ఉన్న ఈ శ్మశాన









వాటికలో లైటింగ్, తాగునీరు, విశ్రాంతి గదులు వంటి కనీస సదుపాయాలు కూడా అందుబాటులో లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## అంధకారంలో అంతిమయాత్రలు

ఇటీవల రాత్రి జరిగిన ఒక అంత్యక్రియల సమయంలో అక్కడ ఒక్క లైట్ కూడా లేకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు సెల్‌ఫోన్ టార్చ్‌ల వెలుతురులోనే కార్యక్రమాలు నిర్వహించాల్సి వచ్చిందని సమాచారం. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విషయం నగరవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## నీటి సౌకర్యం కూడా లేదు

శ్మశాన వాటికలో బోర్‌వెల్ లేదా నీటి సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అంత్యక్రియల సమయంలో అవసరమైన కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అసంపూర్తిగా నిలిచిపోయిన నిర్మాణాలు

శ్మశాన వాటికలో నిర్మిస్తున్న గదులు మధ్యలోనే ఆగిపోయాయని, కొద్దిపాటి నిధులు కేటాయిస్తే పనులు పూర్తి అయ్యే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## కోటి రూపాయల నిధులు ఎక్కడ..?

రోడ్లు, గదుల నిర్మాణం పేరిట కోటి రూపాయల వరకు ఖర్చు చేసినట్లు సమాచారం ఉన్నప్పటికీ... ప్రాంగణంలో ఆ పనుల ఆనవాళ్లు కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. “శ్మశాన వాటిక డబ్బులు కూడా దొబ్బేస్తున్నారా..?” అంటూ స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ మేయర్ డివిజన్ పక్కనే నిర్లక్ష్యం

మాజీ మేయర్ గుండు సుధారాణి ప్రాతినిధ్యం వహించిన డివిజన్‌కు సమీపంలోనే ఉన్న ఈ శ్మశాన వాటిక పరిస్థితి ఇంత దారుణంగా ఉండటం పట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. “వందల కోట్ల అభివృద్ధి చేశామని చెప్పిన పాలకులు... శ్మశాన వాటికకు కనీస వెలుతురు కూడా ఇవ్వలేకపోయారా..?” అంటూ ప్రశ్నిస్తున్నారు.

## టూర్లకు నిధులు... శ్మశానానికి లేవా..?

కార్పొరేటర్లకు ఖరీదైన సెల్‌ఫోన్లు, టూర్లు, ఇతర ఖర్చులకు నిధులు ఉంటే... ప్రజల అవసరాలకు సంబంధించిన శ్మశాన వాటిక అభివృద్ధికి మాత్రం నిధులు ఎందుకు లేవని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## పాలకులు మారినా పరిస్థితి మారలేదు

గత పాలకవర్గం పదవీకాలం ముగిసినా... సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని ప్రజలు అంటున్నారు. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు మారినా శ్మశాన వాటిక పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ కార్పొరేటర్ ఆవేదన?

11వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మీ సురేందర్ ఎన్నిసార్లు విన్నవించినా నిధులు మంజూరు కాలేదని స్థానికులు చెబుతున్నారు.

## “చివరి ప్రయాణానికైనా గౌరవం ఇవ్వండి”

చనిపోయిన వారి అంతిమయాత్ర గౌరవప్రదంగా జరిగేలా కనీస సదుపాయాలు కల్పించాలని ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. పక్కనే ఉన్న మరో శ్మశాన వాటికలో వెలుతురు ఉండగా... హిందూ శ్మశాన వాటికలో మాత్రం ఒక్క లైట్ కూడా లేకపోవడం అధికారుల నిర్లక్ష్యమా..? లేక పాలకుల వైఫల్యమా..? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

## కమిషనర్ వెంటనే స్పందించాలని డిమాండ్

పోతన నగర్ హిందూ శ్మశాన వాటికను మున్సిపల్ కమిషనర్ రాత్రిపూట స్వయంగా సందర్శించి సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. “అభివృద్ధి మాటల్లోనా...? లేక ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాల్లోనా..?” అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం వరంగల్ నగరంలో హాట్‌టాపిక్‌గా మారింది.

# వరంగల్‌లో ఓ ఎస్సై వ్యవహార శైలి చర్చనీయాంశం..?



నిఘా, నేటిధాత్రి :
వరంగల్ నగర పోలీసు పరిధిలో పనిచేస్తున్న ఓ ర్యాంకర్ ఎస్సై వ్యవహార శైలి ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారినట్లు సమాచారం. ప్రజలతో వ్యవహరించే తీరు, కొన్ని వ్యవహారాల్లో అతిగా జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

స్థానిక వర్గాల కథనం ప్రకారం, ఇటీవల నమోదైన ఓ కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ అనంతరం ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పి ఓ దేవాలయం వద్ద డబ్బుల లావాదేవీ జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ అంశంపై అధికారిక ధృవీకరణ వెలువడలేదు.

ఇదే సమయంలో ఇటీవల ఓ వైన్ షాపు వద్ద మద్యం సేవిస్తున్న వ్యక్తులపై లాఠీ ప్రదర్శన చేసిన ఘటన కూడా స్థానికంగా చర్చకు దారితీసినట్లు తెలుస్తోంది. మరోవైపు, ఓ ప్రైవేట్ వ్యక్తి ద్వారా ప్రత్యేక వసూళ్లు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అలాగే కొన్ని ఫైనాన్స్ వ్యవహారాల్లో కొందరికి పరోక్షంగా అండగా ఉంటున్నారనే ప్రచారం స్థానికంగా సాగుతోంది. ఇటీవల ఓ సివిల్ వివాదానికి సంబంధించిన వ్యవహారంలో ఇండ్ల వద్దకు వెళ్లి ఒత్తిడి తీసుకొచ్చారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, “పండుగ రోజు తాగితే అడ్జస్ట్ కావాలి” అన్న తరహాలో వ్యాఖ్యలు చేసినట్లు కాలనీ వాసులు పరస్పరం చర్చించుకుంటున్నారని సమాచారం.

అయితే ఈ ప్రచారాలు, ఆరోపణలపై సంబంధిత ఎస్సై స్పందన తెలియాల్సి ఉంది. ప్రస్తుతం వినిపిస్తున్న ఆరోపణల్లో ఎంతవరకు వాస్తవం ఉందనే విషయం అధికారిక విచారణలోనే తేలాల్సి ఉంది. ఈ అంశంపై ఉన్నతాధికారులు స్పందిస్తారా లేదా అన్నది చూడాల్సి ఉంది.

# రోగుల ఇబ్బందులు దూరం: పోలీసుల చర్యపై వరంగల్ ప్రజల హర్షం

వరంగల్, నేటిధాత్రి:
నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ పరిసరాలు, సికెఎం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే ప్రధాన రహదారిపై నెలకొన్న ట్రాఫిక్ సమస్యలకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. గత కొంతకాలంగా సికెఎం హాస్పిటల్ మార్గంలో చిరు వ్యాపారులు, పూల దుకాణాల నిర్వాహకులు రోడ్డును ఆక్రమించి శాశ్వత, తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా పోలీసులు రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అడుగడుగునా ఇబ్బందులు.. నిలిచిపోయిన అంబులెన్సులు

సికెఎం హాస్పిటల్ వరంగల్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కీలక వైద్య కేంద్రంగా కొనసాగుతోంది. ప్రతిరోజూ వందలాది మంది రోగులు, గర్భిణీలు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారు ఆసుపత్రికి చేరుకుంటుంటారు. అయితే హాస్పిటల్ ప్రవేశ ద్వారం వద్ద పూల దుకాణాలు, బండ్లు, ఇతర వ్యాపారాలు రహదారిని ఆక్రమించడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా



దెబ్బతిన్నాయి. ముఖ్యంగా అంబులెన్సులు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకుని ఆలస్యంగా ఆసుపత్రికి చేరుతున్న ఘటనలు చోటుచేసుకున్నాయి.

## ప్రజల ఫిర్యాదులకు స్పందించిన పోలీసులు

స్థానిక ప్రజలు, రోగుల బంధువులు పలుమార్లు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ట్రాఫిక్‌కు ఆటంకంగా మారిన ఆక్రమణలను తొలగిస్తూ రహదారిని ఖాళీ చేయించారు. దీంతో ప్రస్తుతం వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి.

## పోలీసుల చర్యపై ప్రశంసలు

ప్రాణాలతో పోరాడే రోగులకు ప్రతి నిమిషం విలువైనదని, అలాంటి ప్రాంతాల్లో రోడ్ల ఆక్రమణలు అసలు అనుమతించకూడదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సమయానికి స్పందించి చర్యలు తీసుకున్న పోలీసు అధికారులను స్థానికులు అభినందిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆక్రమణలు మళ్లీ జరగకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కోరుతున్నారు.



# కార్మికుల పొట్టకొడుతున్న వినాయక ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ

- చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఆవేదన
- మూడేళ్లుగా లేని పిఎఫ్ ఇ ఎస్ ఐ సౌకర్యం
- సిబ్బందికి శాపంగా మారిన వినాయక ఏజెన్సీ
- ఉండాల్సింది 22 ఉన్నది 12 మంది సిబ్బందే..
- వినాయక ఏజెన్సీ కాంట్రాక్టును రద్దు చెయ్యాలి
- కార్మిక ప్రజా సంఘాలు డిమాండ్

నేటిధాత్రి, రంగారెడ్డి :
ప్రస్తుతం కాంట్రాక్టు ఏజెన్సీల ద్వారా శ్రమ దోపిడీ, వేతనాల కోత, అకారణ తొలగింపులపై అనేక కార్మిక సంఘాలు తీవ్ర నిరసనలు తెలుపుతున్నప్పటికీ కొన్ని కాంట్రాక్టు ఏజెన్సీలు మాత్రం వారి వైఖరి మారటం లేదు. రోగుల ఆరోగ్యం కాపాడుతూ ఆసుపత్రిలోని సమస్యల పరిష్కారానికి శ్రమిస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల విషయంలో ఏజెన్సీల యాజమాన్యాలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోన్నాయి. చేవెళ్ళ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్ సిబ్బంది కార్మికులకు మూడేళ్లుగా పిఎఫ్(ప్రావిడెంట్ ఫండ్) ఇ ఎస్ ఐ సౌకర్యం కల్పించకుండా కార్మికుల పొట్ట కొడుతున్న వినాయక ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ . ఈ ఆసుపత్రి లేబర్ కాంట్రాక్ట్ గత 3 ఏళ్లకు వినాయక ఏజెన్సీ యాజమాన్యం తీసుకుంది . సిబ్బందికి నెల నెల ఇవ్వాల్సి వేతనాలు మూడు లేదా నాలుగు నెలలకోసారి తప్ప వేతనాలు చెల్లించకుండా కార్మికుల ఉసురుపోసుకుంటుంది. వేతనాల సంగతి అటుంచితే మూడేళ్లుగా అసలు పి ఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యమే కల్పించలేదు. ఇది ముమ్మాటికీ కార్మిక చట్టాలను ఉల్లంగించటమే.

## పని బారెడు... వేతనం బెత్తెడు...

చాకిరి బారెడు, వేతనం బెత్తడం అన్న చందంగా ఉంది వీరి పరిస్థితి. అతి తక్కువ వేతనాలో పని చేస్తున్న కార్మికులు వీరే. కాంట్రాక్ట్ శానిటేషన్ సిబ్బందికి ప్రభుత్వం పి ఎఫ్, ఈఎస్ ఐ తో కలిపి 18వేల వేతనం చెల్లెస్తుంది. కాని వినాయక ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ కాంట్రాక్టు యాజమాన్యం ఈ ఆసుపత్రి సిబ్బందికి పి ఎఫ్, ఇ ఎస్ ఐ సౌకర్యం లేకుండా 10వేల వేతనం చెల్లిస్తూ కార్మికుల పొట్టకొడుతుంది. తమ సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ఆసుపత్రి




సూపరింటెండెంట్ డా. రాజేంద్రప్రసాద్ కు విన్నవించిన సమస్య ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలు జిల్లా ఉన్నతధికారులకు చెప్పుకుందామన్న ఉద్యోగం నుండి తొలగిస్తారేమోననే భయంతో పని చెయ్యాల్సి వస్తుందని, త్వరలో వినాయక కాంట్రాక్టు యాజమాన్యం కక్ష సాధింపు చర్యలో భాగంగా కొందరిని ఉద్యోగం నుండి తొలగించే ప్రయత్నం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో తమకు సమయానుకూలంగా వేతనాలు చెల్లించాలని, న్యాయబద్ధంగా తమకు పి ఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని కోరడం నేరమా అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. నెల నెల జీతాలు ఇవ్వకపోయినా బాధ్యతగా రోగులకు సేవచేస్తూ, ఆసుపత్రి పరిశుభ్రతకు పాటుపడుతున్న పరిశుద్ధ కార్మికులపై వినాయక ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారితీస్తుంది. యాజమాన్యం ఇప్పటికైనా పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలనీ తమకు పిఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని శానిటేషన్ సిబ్బంది కార్మికులు డిమాండ్ చేశారు .

## మూడేళ్లుగా పిఎఫ్, ఈ ఎస్ ఐ బంద్ ..

కార్మిక చట్టాలు ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా నిబంధనల ప్రకారం, 10 లేదా అంతకంటే ఎక్కువ మంది సిబ్బంది ఉన్న ఏ సంస్థలోనైనా ఉద్యోగులకు పిఎఫ్ (ఉద్యోగుల భవిష్య నిధి) వర్తింపజేయడం యాజమాన్యానికి చట్టబద్ధమైన బాధ్యత. నెలకు రూ. 21వేల లోపు వేతనం తీసుకునే ఉద్యోగులందరికీ ఈఎస్ ఐ తప్పనిసరి. ఉద్యోగి వేతనం నుంచి కొంత శాతం (పి ఎఫ్ )కు 12శాతం , (ఈ ఎస్ ఐ )కు 0.75 శాతం మినహాయించి, యాజమాన్యం తమ వంతు వాటాను కూడా జమ చేయాల్సి ఉంటుంది.
దీని ద్వారా ఉద్యోగికి, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య చికిత్సలు అందుతాయి. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వారికి కాంట్రాక్ట్ ఏజెన్సీ ద్వారా పిఎఫ్, ఈ ఎస్ ఐ సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వాలు తరచుగా ఆదేశాలు జారీ చేస్తున్నాయి. కాని కార్మిక చట్టాలకు, ప్రభుత్వ ఆదేశాలకు విరుద్దంగా వినాయక ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ మూడేళ్లుగా పిఎఫ్, ఈ ఎస్ ఐ సదుపాయాలకు పంగనామం పెట్టి సిబ్బంది వేతనాలకు టోకారా వేసింది. చేవెళ్ల ప్రభుత్వ ఏరియా 50 పడకల ఆసుపత్రిలో 22మంది శానిటేషన్ సిబ్బంది ఉండాలి. ఇక్కడ నిత్యం వెయ్యికిపైగా ఓపి రోగులు వివిధ అనారోగ్య సమస్యలతో వస్తుంటారు. ఇక్కడ పెషేంట్ కేర్ లో 8 మంది ,హౌస్ కీపింగ్ కు 14 మంది సిబ్బందితో కలుపుకుని మొత్తం 22 మంది సిబ్బంది క్యాటగిరీల ప్రకారం విధులు నిర్వర్తించాలి. కాని వినాయక ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ కేవలం 12 మంది సిబ్బందితోనే మల్టీపర్పస్ విధానం కింద అవసరాన్ని బట్టి అన్ని పనులకు వారినే ఉపయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే ఉదాసీనతే – సమస్యలకు శాపం

స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రి కాంట్రాక్టుపై ఆయన చూపిస్తున్న ఉదాసీన వైఖరితోనే ఆసుపత్రి సిబ్బంది సమస్యలకు శాపంగా మారింది. అడప దడప ఆసుపత్రి పర్యవేక్షణకు వచ్చి వెళ్లే ఎమ్మెల్యే ఎన్నడూ ఉద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టలేదనే విమర్శలు ఉన్నాయి. పలుమార్లు అసుపత్రి కార్మికులు తమ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పిఎఫ్, ఈఎస్ ఐ కల్పించేవిదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# స్టేషన్ గడప తడితే... న్యాయం దొరుకుతుందా..?

## పేరున్నవాడికి వేగం.. పేదవాడికి నిరీక్షణ..?






- రేపు మాపు అంటూ రోజుల తరబడి తిప్పడం, తీరా.. ఇది మా పరిధి కాదు అంటూ వేరే స్టేషన్ కి పంపడం
- పోలీస్ స్టేషన్ల చుట్టూ “ఫోటో సెషన్ కల్చర్”పై ప్రజల్లో చర్చ
- “సార్ నాకు తెలుసు...”అనే సంస్కృతి పెరుగుతోందా..?
- సెటిల్మెంట్లు, పరిచయాల ప్రచారంపై అనుమానాలు
- పోలీసింగ్ అంటే భయం కాదు... భరోసా కావాలి

నేటిధాత్రి ప్రత్యేక కథనం, డెస్క్.
ఒకప్పుడు పోలీస్ స్టేషన్ అంటే ప్రజలకు నమ్మకం. అక్కడికి వెళ్లిన వ్యక్తి “న్యాయం కోసం వెళ్లాడు” అనే భావన ఉండేది. చట్టం ముందు అందరూ సమానమే... పోలీసింగ్ అంటే భరోసా... అదే ప్రజాస్వామ్యానికి బలం. కానీ ప్రస్తుతం కొన్ని చోట్ల కనిపిస్తున్న పరిస్థితులు మాత్రం సామాన్యుల్లో కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. పోలీస్ స్టేషన్ గడప తడితే నిజంగా న్యాయం దొరుకుతుందా..? లేక పరిచయాలు, ఫోన్‌లు, ఒత్తిళ్లు ఉంటేనే వ్యవస్థ కదులుతుందా..? అనే చర్చ బలంగా వినిపిస్తోంది.

## “తెలిసిన వాళ్లు ఉన్నారు...” అనే కొత్త సంస్కృతి..?

ఇటీవల కొన్ని పోలీస్ స్టేషన్లలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులను కొందరు వ్యక్తులు తరచూ కలుస్తూ ఉండటం చర్చనీయాంశమైంది. బొకేలు, శాలువాలు, స్వీట్లు తీసుకుని మర్యాదపూర్వకంగా కలవడం వరకు సాధారణంగానే కనిపించినా... ఆ తర్వాత ఆ ఫోటోలను సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయడం ఇప్పుడు అనేక అనుమానాలకు దారితీస్తోంది.“సార్ మా వాళ్లు...”“ఒక ఫోన్ చేస్తే పని అయిపోతుంది...”“ఏ పని అయినా చేయిస్తాడు.”
అనే ప్రచారాలు సామాన్యుల్లో కొత్త సందేహాలను రేకెత్తిస్తున్నాయి. పోలీస్ అధికారులతో దిగిన ఫోటోలను ఆధారంగా చేసుకుని ప్రభావం చూపించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిచయాలను అడ్డుపెట్టుకుని కొందరి వద్ద మధ్యవర్తిత్వాలు, సెటిల్మెంట్లు కూడా జరుగుతున్నాయనే ప్రచారం సాగుతోంది.

## అధికారిక హోదా లేకపోయినా ప్రభావం..?

చర్చనీయాంశంగా మారిన ఓ వ్యక్తికి ఎలాంటి అధికారిక హోదా లేదని సమాచారం. ప్రజాప్రతినిధి కాదు. రాజకీయ నాయకుడు కాదు. ప్రభుత్వ ఉద్యోగి కూడా కాదు. మామూలు సాధారణ వ్యక్తే. అయితే పోలీస్ అధికారులతో తరచూ ఫోటోలు దిగడం, వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ద్వారా “ప్రభావవంతుడు” అనే ఇమేజ్ సృష్టించుకునే ప్రయత్నం జరుగుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గతంలో ఓ కేసులో పోలీస్ స్టేషన్‌లో ఉన్న వ్యక్తిని ప్రత్యేక అనుమతులతో కలిసినట్లు ప్రచారం జరగడం మరింత చర్చకు దారి తీసింది. సాధారణంగా పరిమితులు ఉండే ప్రాంతాల్లోకి ఆయన ఎలా వెళ్లగలిగాడనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. “న్యాయం చేస్తా...” అంటూ డబ్బుల డిమాండ్ చేసినట్లు కూడా అప్పట్లో ప్రచారం జరిగినట్లు సమాచారం.

## ఒకే స్టేషన్... రెండు విధానాలా..?

వరంగల్ నగరంలోని ఒక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినట్లు ప్రచారంలో ఉన్న రెండు సంఘటనలు ఇప్పుడు చర్చకు కారణమయ్యాయి.

## మొదటి ఘటనలో వేగంగా ఎఫ్ఐఆర్..?

నగరంలో ప్రభావం ఉన్న వ్యక్తి తనకు తెలిసిన వారి ద్వారా ఇతర రాష్ట్రాల నుంచే ఫోన్‌లు చేయించుకుని ఫిర్యాదు ఇచ్చినట్లు సమాచారం. ఆ ఫిర్యాదుపై వేగంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిసింది. అయితే ఫిర్యాదులో పేర్లు ఉన్నవారిని ముందుగా పిలిచి వివరణ తీసుకోలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఎఫ్ఐఆర్ నమోదై కోర్టుకు వెళ్లిన తర్వాతే తమ పేర్లు అందులో ఉన్నట్లు తెలిసిందని కొందరు వాపోయినట్లు సమాచారం. “మమ్మల్ని ఒక్కసారి కూడా పిలవలేదు...”“మా వాదన వినలేదు...”“డైరెక్ట్‌గా ఎఫ్ఐఆర్ ఎలా చేస్తారు సార్..?”అని ప్రశ్నించినా... “విచారణ ప్రకారం చేశాం...” అనే సమాధానం వచ్చిందని ప్రచారం జరుగుతోంది.

## ఇంకో కేసులో మాత్రం “రేపు రండి.. రోజుల తరబడి తిప్పడం...”తీరా ఇది వేరే స్టేషన్ మా పరిధి కాదు అని చెప్పడం

ఇదే సమయంలో అదే స్టేషన్‌లో మరో వ్యక్తి తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లినప్పుడు మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని సమాచారం.“రేపు రండి...”“మళ్లీ రండి...”“పిటిషన్ ఇలా రాయాలి...”“ఇంకోసారి రండి...”అంటూ రోజుల తరబడి తిప్పించుకున్నారని చెబుతున్నారు. ఫిర్యాదు స్వీకరించడమే ఆలస్యం కాగా. ఎఫ్ఐఆర్ ఎప్పుడు అవుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. అయితే తీరా చూస్తే ఇది వేరే స్టేషన్ ఎక్కడికి వెళ్ళండి అని పంపినట్లు సమాచారం. దీంతో ఇప్పుడు సామాన్యుల్లో ఒక ప్రశ్న బలంగా వినిపిస్తోంది.“ఎఫ్ఐఆర్ కావాలంటే న్యాయం సరిపోదా..? లేక పరిచయాలు కూడా ఉండాలా..?”

## “తెల్లచొక్కాల కల్చర్” పెరుగుతోందా..?

పోలీస్ స్టేషన్ ప్రజలకు భరోసా ఇచ్చే స్థలం కావాలి. కానీ కొందరి ప్రవర్తన వల్ల అది ప్రభావ ప్రదర్శనల కేంద్రంగా మారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెల్లచొక్కాలు వేసుకుని స్టేషన్‌లకు వెళ్లడం.
అధికారులతో ఫోటోలు దిగడం.“మా సార్...” అంటూ పేర్లు చెప్పుకోవడం... ఇలాంటి వ్యవహారాలు సామాన్యుల్లో అసహనాన్ని పెంచుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. పేదవాడు పోలీస్ స్టేషన్‌లో ధైర్యంగా మాట్లాడలేని పరిస్థితి ఏర్పడితే అది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని న్యాయవాదులు అంటున్నారు.

## పోలీసింగ్ అంటే భయం కాదు... భరోసా కావాలి

చట్టం ముందు అందరూ సమానమే అని రాజ్యాంగం చెబుతోంది. కానీ నేలమీద మాత్రం “తెలిసిన వాళ్లకు వేగం... తెలియని వాళ్లకు నిరీక్షణ...” అనే భావన పెరగడం ఆందోళన కలిగించే అంశమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే వ్యక్తి నేరస్థుడై ఉండొచ్చు... బాధితుడై ఉండొచ్చు... కానీ ముందుగా అతను ఒక పౌరుడు. అతని వెనుక డబ్బు ఉందా...? రాజకీయ బలం ఉందా...? పెద్ద ఫోన్ ఉందా...? అనేది కాదు... అతనికి న్యాయం కావాలా లేదా...? అనేదే ప్రధాన ప్రశ్న కావాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత

పోలీస్ వ్యవస్థపై ప్రజలకు ఇంకా నమ్మకం ఉంది. అందుకే చివరి ఆశగా స్టేషన్ గడప తడుతున్నారు. కానీ అక్కడ కూడా పేదవాడికి నిరీక్షణ... ప్రభావవంతుడికి ప్రాధాన్యం కనిపిస్తే ఆ నమ్మకం దెబ్బతింటుందని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌లు “సెటిల్మెంట్ సెంటర్లు” అన్న ముద్ర కాకుండా... “న్యాయం అందించే కేంద్రాలు” అన్న గౌరవం నిలుపుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు మరింత పెరిగిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# గాడి తప్పుతున్న "లా అండ్ ఆర్డర్"..?

●నగరంలో పెరుగుతున్న గ్యాంగ్ కల్చర్..?
●కత్తి దాడులు, సెటిల్మెంట్లు, రాత్రి సంస్కృతి..!
●మేల్కొనాల్సింది పోలీసులా..? తల్లిదండ్రులా..? సమాజమా..?

వరంగల్ నిఘాటీం, నేటిధాత్రి

వరంగల్ నగరంలో ఇటీవల వరుసగా వెలుగులోకి వస్తున్న ఘటనలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. రాత్రివేళ యువకుల ఆగడాలు, గుంపులుగా తిరుగుతూ హల్‌చల్ చేయడం, కత్తి దాడులు, సెటిల్మెంట్ ఆరోపణలు, రాజకీయ పేర్లు చెప్పుకుంటూ ప్రభావం చూపించే వర్గాలు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగే అనధికార మధ్యవర్తులు, ఫేక్ జర్నలిజం పేరుతో ఒత్తిళ్లు, ఇవన్నీ కలిసి నగర శాంతిభద్రతల పరిస్థితిపై పెద్ద ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఇటీవల గిర్మాజీపేటలో జరిగిన కత్తి దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం మరింత చర్చకు దారితీసింది. చిన్న విషయానికి యువకులు కత్తులతో దాడి చేసే స్థాయికి పరిస్థితులు చేరుకున్నాయా..? అనే భయం ఇప్పుడు ప్రజల్లో వ్యక్తమవుతోంది.

## మందలిస్తే కత్తులా..? గిర్మాజీపేట ఘటనతో కలకలం

స్థానిక సమాచారం ప్రకారం గిర్మాజీపేట ప్రాంతానికి చెందిన కొందరు యువకులు రాత్రివేళ వీధుల్లో మద్యం సేవిస్తూ బీరు బాటిళ్లు పగలగొడుతూ న్యూసెన్స్ చేస్తున్నారని తెలుస్తోంది. అదే ప్రాంతానికి చెందిన బూర రత్నసాగర్ అలియాస్ "లల్లి" వారిని మందలించినట్లు సమాచారం. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న గిర్మాజీపేటకు చెందిన ఇద్దరు యువకులు కైఫ్ (తండ్రి: ముస్తాఫ్) మరియు అతని స్నేహితుడు హరీష్ (తండ్రి: యాదగిరి) తేదీ 19-05-2026 రాత్రి సమయంలో గిర్మాజీపేట బొడ్రాయి సమీపంలో రత్నసాగర్‌పై కత్తితో దాడికి పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఆయనకు గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. చికిత్స అనంతరం బాధితుడు ఇంతేజార్గంజ్ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. "సాధారణ మందలింపుకే కత్తులు తీసే పరిస్థితి వస్తే... నగరంలో యువత ఏ దిశగా వెళ్తోంది..?" అనే ప్రశ్న ప్రజల్లో వినిపిస్తోంది.

సోషల్ మీడియాలో ఫార్వర్డ్ మెసేజులు చేస్తేనే ఆగ్రహంతో స్పందించే ఓ పోలీసు అధికారి.. ఇక్కడ మాత్రం ఎందుకు సైలెంట్ అయ్యారనే చర్చ కూడా వినిపిస్తోంది. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అవసరమైతే రౌడీ షీట్లు ఓపెన్ చేయాలని స్థానికులు కోరుతున్నారు. "బయట నిలబడితే వచ్చి లాఠీతో కొట్టే అధికారి.. కొందరి పట్ల మాత్రం సానుకూల ధోరణి ఎందుకు చూపిస్తున్నారు..?" అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. పైగా "గంజాయి మద్యం మత్తులో దాడి" అంటూ ట్రోలింగ్ పెడితే.. "మీకు ఏమి తెలుసు..? ప్రూఫ్ ఉందా..?" అంటూ మీడియాపై అసహనం వ్యక్తం చేయడం తప్ప.. ఒకవేళ ఈ దాడిలో బాధితుడి ప్రాణాలు పోతే ఎవరు బాధ్యత వహిస్తారనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. "సివిల్ కేసుల్లో పెట్టే శ్రద్ధ.. పెట్రోలింగ్‌పై పెడితే బాగుంటుంది" అంటూ కొంత మంది ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. "నా పరిధిలో ఎక్కడ ఏమి జరిగినా నాకు తెలుసు" అని చెప్పే అధికారులు.. మరి ఈ దాడులు, రాత్రివేళ యువకుల హల్‌చల్ ఎలా జరుగుతున్నాయనే ప్రశ్న కూడా స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

## ఐదు నిమిషాల్లో 50 మంది యువకులా..? నగరంలో గ్యాంగ్ కల్చర్ పెరుగుతోందా..?

ఇటీవల మరో ఘటనలో ఓ ఇంటి ముందు అల్లరి చేస్తున్న యువకులను ప్రశ్నించగానే... కేవలం కొద్ది నిమిషాల్లోనే భారీ సంఖ్యలో యువకులు అక్కడికి చేరుకున్నారనే ప్రచారం ఇప్పుడు కలకలం రేపుతోంది. భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు డయల్-100కు ఫోన్ చేయగా పోలీసులు చేరుకున్నట్లు సమాచారం. అయితే "మేము వచ్చే వరకు ఆగాలి... మీరెలా బెదిరిస్తారు..?" అంటూ స్పందించిన ఓ ర్యాంకర్ ఎస్సై వ్యవహార శైలి కూడా చర్చనీయాంశమైంది. కానీ ప్రజలు అడుగుతున్న అసలు ప్రశ్న ఒక్కటే"ఐదు నిమిషాల్లో అంత మంది యువకులు ఎలా వచ్చారు..?"ఇది సాధారణ స్నేహితుల సమూహమా..? లేక కాలనీల వారీగా పనిచేసే గుంపులున్నాయా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా ఇలాంటి అంశాలపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

## "సర్దుకోవాలి" అంటారా..? ఫిర్యాదు చేసిన కుటుంబాల వేదన

"సార్... మా ఇంటి ముందు మందు తాగుతున్నారు... టాయిలెట్ చేస్తున్నారు.." అంటూ ఫిర్యాదు చేసిన కుటుంబానికి..."ఒకే కాలనీలో ఉంటున్నారు... సర్దుకోవాలి.. పండుగ అన్నప్పుడు తాగుతారు.." అంటూ స్పందించినట్లు ప్రచారం జరుగుతోంది. తాగుబోతులను మందలించాల్సింది పోయి.. వారికే సానుకూలంగా మాట్లాడటం బాధాకరమని స్థానికులు అంటున్నారు. ఒంటరి మహిళలు, కుటుంబాలు భయాందోళనలో జీవించాల్సిన పరిస్థితి రావడం ఆందోళన కలిగించే అంశమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## రాత్రంతా రోడ్లపైనే యువత, తల్లిదండ్రులు గమనించాల్సిన సమయం

వరంగల్ నగరంలో రాత్రి 10 గంటల తర్వాత మొదలయ్యే యువత సంచారం తెల్లవారుజాము వరకు కొనసాగుతోందని స్థానికులు చెబుతున్నారు. ముగ్గురు ముగ్గురుగా బైక్‌లపై తిరగడం, బిర్యానీ సెంటర్ల వద్ద గుమికూడడం, రోడ్లపైనే మద్యం సేవించడం, కాలనీల్లో హడావుడి చేయడం, తెల్లవారుజాము వరకు బయట తిరగడం. ఇప్పుడు సాధారణ దృశ్యాలుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. తల్లిదండ్రులు ఉద్యోగాలు, జీవన పోరాటాలతో బిజీగా ఉండటం వల్ల పిల్లలపై పూర్తి స్థాయిలో నిఘా పెట్టలేకపోతున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కానీ"మీ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు..? ఎవరితో తిరుగుతున్నారు..? ఏం చేస్తున్నారు..?" తెలుసుకోవాల్సిన బాధ్యత పూర్తిగా తల్లిదండ్రులదేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## దారి తప్పుతున్న యువత..?

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్‌లు.. బైండోవర్‌లు

ఘమరోవైపు నగరంలో కొందరు రౌడీ షీటర్లకు పోలీసులు కౌన్సిలింగ్‌లు నిర్వహించడం.. బైండోవర్ కేసులు నమోదు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే మరో ప్రశ్న కూడా వినిపిస్తోంది. చిన్న వయస్సులోనే యువత దారి తప్పుతోందా..? రాత్రి పూట చిన్న చిన్న వయస్సు గల యువకులు గుంపులుగా తిరగడం.. మద్యం సేవించడం.. గొడవలకు దిగడం చూస్తుంటే తల్లిదండ్రుల బాధ్యత కూడా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కౌన్సిలింగ్‌లతోనే పరిస్థితి అదుపులోకి వస్తుందా..?

రాత్రివేళల్లో జరుగుతున్న దాడులు.. గుంపుల హల్‌చల్.. యువకుల భయరహిత ప్రవర్తన చూస్తుంటే కఠిన చర్యలు అవసరమని పలువురు భావిస్తున్నారు.

యువత నేరాల బాట పట్టే ప్రమాదమా..? ఈ రోజు సరదాగా రాత్రిపూట తిరిగే యువకులు... రేపు చెడు స్నేహాలు, మద్యం, గంజాయి, గ్యాంగ్ సంస్కృతికి బానిసయ్యే ప్రమాదం ఉందని సామాజిక వర్గాలు హెచ్చరిస్తున్నాయి."ఇప్పుడే నియంత్రించకపోతే.. రేపటి పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారొచ్చు" అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

నాకాబందీ తరహాలో ప్రత్యేక డ్రైవ్‌లు అవసరం

ప్రజలు ఇప్పుడు రాత్రివేళల్లో కఠిన నిఘా కోరుతున్నారు.

పోలీసులు చేపట్టాల్సిన చర్యలు, ప్రతిరోజు నాకాబందీలు, రాత్రిపూట తిరిగే యువకుల వివరాల నమోదు, పదేపదే కనిపించే యువకుల తల్లిదండ్రులకు సమాచారం, కౌన్సిలింగ్ కార్యక్రమాలు, కాలనీల్లో ప్రత్యేక పెట్రోలింగ్, బెల్ట్ షాపులపై చర్యలు,బహిరంగ మద్యం సేవనంపై కేసులు వంటి చర్యలు అవసరమని ప్రజలు కోరుతున్నారు.

## స్టేషన్లలో పెరుగుతున్న "సెటిల్మెంట్ కల్చర్"..?

ఒకప్పుడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే గౌరవం ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెల్లచొక్కాలు, కార్లు, బొకేలు. శాలవాలు., ఫోటోలు. స్టేటస్‌లు.. ఇవే ఎక్కువగా కనిపిస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. "స్టేషన్‌లో తెలిసిన వాళ్లు ఉన్నారు" అంటూ.. పంచాయితీలు, సెటిల్మెంట్లు, డబ్బుల వసూళ్లు అధికారుల పేర్లు చెప్పి బెదిరింపులు జరుగుతున్నాయనే ప్రచారం స్థానికంగా చర్చనీయాంశమవుతోంది. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన స్టేషన్లు... ప్రభావ కేంద్రాలుగా మారకూడదని ప్రజలు కోరుతున్నారు.

## ఫేక్ జర్నలిజం కొత్త సమస్యగా మారుతోందా..?

ఇటీవల కొందరు తమను జర్నలిస్టులమని చెప్పుకుంటూ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ గొట్టం పట్టుకుని... సోషల్ మీడియాలో చిన్న పోస్టులు పెట్టుకుని..."రిపోర్టర్లు"గా పరిచయం చేసుకుంటూ.. స్టేషన్లలో కూర్చోవడం, సెటిల్మెంట్లు చేయడం, అధికారులతో ఫోటోలు దిగడం, బాధితుల నుంచి డబ్బులు తీసుకోవడం జరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి."వార్తలు తక్కువ... సెటిల్మెంట్లు ఎక్కువ"అనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. నిజమైన జర్నలిజాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## టిఫిన్ సెంటర్లు.. పూల వ్యాపారం ముసుగులో సెటిల్మెంట్లా..?

వరంగల్ తూర్పు, వర్ధన్నపేట ప్రాంతాల్లో పూల వ్యాపారం, టిఫిన్ సెంటర్ల పేరుతో కొందరు భూ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారనే ప్రచారం కొనసాగుతోంది. ఓ మంత్రి పేరు చెప్పుకుంటూ... ల్యాండ్ సెటిల్మెంట్లు, పోలీస్ ప్రభావం చూపించడం, కాలనీల్లో గుంపులు ఏర్పరచడం, మీడియాపై ఒత్తిళ్లు తీసుకొస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి అంశాలపై పోలీసులు, ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## 24 గంటల బెల్ట్ షాపులు, బిర్యానీ సెంటర్లు యువతకు రాత్రి అడ్డాలా..?

నగరంలో కొన్ని ప్రాంతాల్లో రాత్రంతా పనిచేసే... బెల్ట్ షాపులు, పాన్ షాపులు, బిర్యానీ సెంటర్లు,ఆన్‌లైన్ ఫుడ్ పాయింట్లు యువత గుంపులకు కేంద్రాలుగా మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా అవసరమని ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ వడ్డీ వ్యాపారాలు, యువత గ్యాంగ్‌లా..?

కొన్ని కాలనీల్లో అక్రమ వడ్డీ వ్యాపారాలు నిర్వహించే వ్యక్తులు యువతను తమ చుట్టూ గుంపులుగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం తాగించడం, కాలనీల్లో అడ్డాలు వేయించడం ప్రజలను బెదిరించడం, రాజకీయాల్లోకి రావాలనే ఆశతో గ్యాంగ్‌లు పెంచుకోవడం జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఒంటరి మహిళల ఇళ్ల ముందు గుంపులుగా కూర్చోవడం... అడిగితే బెదిరింపులకు దిగడం వంటి ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

## "చట్టం అందరికీ ఒకటే" అన్న నమ్మకం రావాలి

ప్రభావం ఉన్నవారికి ఒక విధంగా... సాధారణ ప్రజలకు మరో విధంగా వ్యవహరిస్తే... ప్రజల్లో చట్టంపై నమ్మకం దెబ్బతింటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

పోలీసులు.... నిష్పక్షపాత ధోరణి, కఠిన చర్యలు, రాత్రి నిఘా, యువతపై ప్రత్యేక దృష్టి, సెటిల్మెంట్ మాఫియాపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## వార్తలు రాస్తే కేసులా..?

కొన్ని సంఘటనలపై వార్తలు ప్రచురించిన మీడియా ప్రతినిధులపై ఒత్తిళ్లు తెస్తున్నారనే ప్రచారం జరగడం గమనార్హం. సోషల్ మీడియాలో వార్తలు ఫార్వర్డ్ చేసిన వారిపైనా చర్యలు తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో మీడియా ప్రశ్నించడం సహజమని.. అయితే వార్తలు రాసిన వారిపైనే వ్యక్తిగతంగా కోపం పెట్టుకోవడం సరైన విధానం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఇప్పటికైనా మేల్కొనాల్సిన సమయం

ఈ రోజు... కత్తి దాడులు, రాత్రి గ్యాంగ్‌లు, సెటిల్మెంట్ సంస్కృతి, ఫేక్ జర్నలిజం, అక్రమ ఫైనాన్స్ ప్రభావం యువతలో మద్యం సంస్కృతి. చిన్న విషయాల్లా కనిపించవచ్చు. కానీ ఇవే రేపటి పెద్ద నేరాలకు బీజాలు కావచ్చని సామాజిక వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

## గాడి తప్పుతున్న "లా అండ్ ఆర్డర్"..?

"గిర్మాజీపేట ఘటన" ఒక సాధారణ గొడవగా కనిపించినా.. నగరంలో పెరుగుతున్న భయరహిత వాతావరణానికి సంకేతమా..? అన్న చర్చ ఇప్పుడు జరుగుతోంది. రాత్రివేళల్లో గుంపులుగా తిరిగే యువకులు.. చిన్న విషయాలకే కత్తులు తీసే పరిస్థితులు.. ప్రభావవంతుల పేర్లు చెప్పుకుంటూ తిరిగే వర్గాలు.. మీడియాపై ఒత్తిళ్ల ఆరోపణలు, బెదిరింపులు.. ఇవన్నీ కలిపి ప్రజల్లో ఆందోళన పెంచుతున్నాయి. పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించి.. లి"చట్టం అందరికీ ఒకటే" అన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## దారి తప్పుతున్న యువత.. ఆలోచించాల్సిన సమయం వచ్చింది..! రాత్రంతా రోడ్లపైనే యువత.. పెరుగుతున్న ప్రమాద సంకేతాలు..?

వరంగల్ నగరంలో ఇటీవల యువత ప్రవర్తనపై తల్లిదండ్రులు, ప్రజలు, పోలీసు వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రాత్రి 10 గంటలు దాటిన తర్వాత మొదలయ్యే యువకుల సంచారం తెల్లవారుజాము వరకు కొనసాగుతుండటం అనేక ప్రశ్నలకు తావిస్తోంది. ఒక్కరోజు అంటే ఏదో పని మీద అనుకోవచ్చు... కానీ ప్రతిరోజూ గుంపులుగా బయట తిరగడం, బైక్‌లపై హల్‌చల్ చేయడం, రోడ్లపైనే సమయాన్ని గడపడం ఇప్పుడు సాధారణ దృశ్యంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా... ముగ్గురు ముగ్గురుగా బైక్‌లపై తిరగడం, అర్ధరాత్రి వరకు బిర్యానీ సెంటర్ల వద్ద గుమికూడడం,రోడ్లపైనే మద్యం సేవించడంకాలనీల్లో హడావుడి చేయడంవంటి ఘటనలు పెరుగుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

తల్లిదండ్రులు గమనించాల్సిన సమయం వచ్చింది చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు ఉద్యోగాలు, జీవన పోరాటాలతో బిజీగా ఉండటంతో పిల్లలపై పూర్తి స్థాయిలో నిఘా ఉండడం లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉదయం ఉద్యోగాలకు వెళ్లి... రాత్రి అలసటతో ఇంటికి చేరుకుని నిద్రపోతున్న సమయంలో... యువత మాత్రం స్నేహితులతో కలిసి రాత్రివేళ బయటకు వస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. తెల్లవారుజాము 3 నుంచి 4 గంటల వరకు రోడ్లపైనే తిరుగుతున్న యువతపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారాలా..?

గిరిగిరి ఫైనాన్స్ పేరుతో నడుస్తున్న కొన్ని వ్యాపారాలకు సరైన అనుమతులు ఉన్నాయా..? అనే ప్రశ్నలు కూడా వస్తున్నాయి. పోలీసులు, రెవెన్యూ అధికారులు ఇలాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## పోలీస్ లు, తల్లిదండ్రులు, సమాజం కలిసి ముందుకు రావాలి

యువతను కాపాడాలంటే, తల్లిదండ్రుల పర్యవేక్షణ పోలీసుల కఠిన నిఘా, కాలనీల్లో సామాజిక బాధ్యత, అక్రమ కార్యకలాపాల నిర్మూలన, నిజమైన జర్నలిజానికి ప్రాధాన్యత, యువతకు కౌన్సిలింగ్ అత్యవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

"ఇప్పుడే నియంత్రించకపోతే... రేపటి వరంగల్ ఎలా ఉంటుంది..?" అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి కుటుంబాన్ని... ప్రతి పోలీసు అధికారిని, ప్రతి బాధ్యత గల పౌరుడిని ఆలోచింపజేస్తోంది.

# వృద్ధురాలి సమస్యపై స్పందించిన అధికారులు..

## "నేటిధాత్రి" కథనం ఫలితం..!

కథనానికి స్పందన నేటిధాత్రి కథనానికి స్పందన



వరంగల్, నేటిధాత్రి:

వరంగల్ 19వ డివిజన్ భగత్‌సింగ్ నగర్‌కు చెందిన వృద్ధ మహిళ జన్ను శాంతమ్మ ఆవేదనకు చివరకు అధికార యంత్రాంగం స్పందించింది. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోనివ్వకుండా కొందరు అడ్డుకుంటున్నారంటూ వృద్ధురాలు కన్నీటి పర్యంతమవుతూ మీడియా ఎదుట చేసిన విజ్ఞప్తిని "నేటిధాత్రి" ప్రముఖంగా ప్రచురించిన విషయం తెలిసిందే.

గత 19 సంవత్సరాలుగా అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న జన్ను శాంతమ్మ, భర్త మరణానంతరం ఒంటరిగా జీవనం సాగిస్తోంది. ప్రభుత్వం ఆమె పరిస్థితిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా, మొదటి విడత నిధులు కూడా విడుదలయ్యాయి. ఆ డబ్బులతో బేస్‌మెంట్ పనులు పూర్తి చేసి పిల్లర్లు నిర్మించడంతో పాటు బోర్‌వెల్ కూడా తవ్వించుకుంది.

అయితే గోడల నిర్మాణం ప్రారంభించబోతున్న సమయంలో స్థానిక రాజకీయ నాయకుడు రేపూడి భాస్కర్ మరియు అతని కుమారుడు వచ్చి "ఈ స్థలం మాది" అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వృద్ధురాలు ఆరోపించింది. అంతేకాకుండా రెండో విడత ఇందిరమ్మ నిధులు విడుదల కాకుండా అధికారుల వద్ద ఫిర్యాదులు చేసి డబ్బులు ఆపించారని కూడా ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

ఈ కథనం వెలువడిన అనంతరం హౌసింగ్ శాఖ అధికారులు విచారణ చేపట్టి అధికారిక నివేదిక విడుదల చేశారు. ఆ నివేదికలో జన్ను శాంతమ్మ గత 19 సంవత్సరాలుగా అదే స్థలంలో నివసిస్తున్నట్లు, ఆమె పేరుపై విద్యుత్ కనెక్షన్ ఉన్నట్లు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి మొదటి విడత నిధులు విడుదల చేసినట్లు స్పష్టం చేశారు. అలాగే బేస్‌మెంట్, పిల్లర్లు, బోర్‌వెల్ పనులు పూర్తయినట్లు కూడా అధికారులు గుర్తించారు.

ఇదే స్థలంపై ఆర్. ప్రభావతి పేరుతో అభ్యంతరాలు వచ్చినప్పటికీ, ఆమె ఇప్పటికే మరణించినట్లు అధికారుల విచారణలో వెల్లడైనట్లు నివేదికలో పేర్కొన్నారు. ప్రస్తుతం సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేసినట్లు సమాచారం.

కథనం ప్రచురించిన అనంతరం కొందరి నుంచి బెదిరింపు కాల్స్ వచ్చినప్పటికీ, ఒక వృద్ధురాలికి న్యాయం జరగాలనే లక్ష్యంతో "నేటిధాత్రి" వెనకడుగు వేయకుండా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. చివరకు అధికారులు స్పందించి విచారణ చేపట్టడంతో స్థానికులు నేటిధాత్రి ధైర్యసాహసాలను అభినందిస్తున్నారు.


వృద్ధురాలి కన్నీటి గాథ..

"ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే మీడియా ఉండాలి. ఒక నిరుపేద వృద్ధురాలికి న్యాయం జరిగే వరకు పోరాడిన నేటిధాత్రి అభినందనీయం'' అని కాలనీవాసులు పేర్కొన్నారు.

జన్ను శాంతమ్మకు పూర్తిస్థాయి న్యాయం జరిగి, ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిలో ఆమె గౌరవంగా జీవించే రోజు రావాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇళ్ల నిర్మాణం ఒకవైపు.. రాజకీయ పోరు మరోవైపు



●త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం
●ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి
●జీహెచ్ఎంసీ పరిధిలో 18 వేల ఇళ్లు మంజూరు
●కేటీఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు
●మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18 వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లామని, 13 చోట్ల స్థలాలను పరిశీలించామని చెప్పారు. జీహెచ్ఎంసీలో స్థల కొరత కారణంగా 18 వేల ఇళ్లకే పరిమితం కావాల్సి వచ్చిందన్నారు. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నామని, జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తామని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుపై రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. రెండో విడతలో మరో 2 వేల ఇళ్లు కేటాయిస్తామని వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఇందిరమ్మ ఇళ్ల అంశంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ ఇళ్లు నిర్మించకపోతే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయబోనని పేర్కొన్నారు. "మేము అంతకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే మీరు రాజకీయాలకు దూరంగా ఉంటారా?" అంటూ కేటీఆర్‌కు సవాల్ విసిరారు. ఇప్పటికే హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కూడా స్పందించారు. మే 23న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు పొందిన కుటుంబాలను అడిగితే తెలుస్తుందని వ్యాఖ్యానించారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి చురకలు అంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు వీఆర్ఎస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు.

# కల్లాల వద్ద దైన్యంగా రైతులు

హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు.

ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.

ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు.



రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు వంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు (ఎంఎస్పీ) ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దునిద్ర వీడి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## సమ్మర్ క్రికెట్ క్యాంప్‌ను సందర్శించిన క్రికెట్ అసోసియేషన్




**నర్సంపేట, నేటిధాత్రి:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్సంపేటలోని గీతాంజలి ప్రైమరీ పాఠశాల క్రీడా మైదానంలో నెల రోజుల పాటు నిర్వహిస్తున్న ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ఉమ్మడి జిల్లాల క్రికెట్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, సమ్మర్ క్రికెట్ క్యాంపులో కోచ్ వద్ద మెలకువలతో పాటు మంచి క్రమశిక్షణ అలవర్చుకోవడం ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి ఎదుగుతారని, అందుకు ఉదాహరణ ధోనీ అని తెలిపారు. నర్సంపేట డివిజన్ క్రికెట్ కార్యదర్శి డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, నర్సంపేట సమ్మర్ క్యాంప్‌కు వచ్చిన అనూహ్య స్పందనకు అనుగుణంగా ఈ ఏడాది నుంచి రెగ్యులర్ క్రికెట్ క్యాంప్ అవకాశం కల్పించాలని కోరగా, కార్యదర్శి వెంటనే స్పందించి సానుకూలత ప్రకటించారు. అనంతరం క్రీడాకారులకు న్యూట్రిషన్ ఫుడ్‌లో




భాగంగా అరటి పండ్లు, కోడి గుడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు అభినవ వినయ్, క్యాంప్ కోచ్ నరేందర్, మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు బరిలో జుమ్ములాల్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పదవి పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులకు ఇవ్వాలని 11వ వార్డు మాజీ కౌన్సిలర్ జుమ్ములాల్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 నుండి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వెంటే మాజీ ఎమ్మెల్యే గండ్రకు నమ్మిన బంటు పని చేశాను ప్రతిపక్ష కౌన్సిలర్ గా ఉన్నప్పుడు జైలుకు వెళ్లిన లీడర్ గుర్తింపు పొందాను ఏకధాటిగా 15 ఏండ్లు ప్రజా ప్రతినిధిగా ప్రజాక్షేత్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని లంబాడ తండాలో బీఆర్ ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేశాను 11 వ వార్డులో రిజర్వేషన్ మారిన కొత్త అభ్యర్థిని తన బుజస్కందాలపై వేసుకుని గెలిపించిన గెలిపియడం జరిగింది. కావున భూపాలపల్లి అర్బన్ పార్టీ అధ్యక్షుడిగా అన్ని విధాల అర్హత కలిగిన నాయకుడిని కావున నాకు అధ్యక్ష పదవి ఇవ్వాలని వారు అన్నారు బిఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అయ్యే వరకు కష్టపడి పని చేస్తాను అని వారు అన్నారు

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కరువు....గన్ని సంచుల కొరత...సెంటర్ ఇంచార్జిల నిర్లక్ష్యం మూలంగా అవస్థలు పడుతున్న రైతులు...ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** అకాల వర్షం మూలంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కురిసిన అకాల వర్షం మూలంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి, మక్కలు తడిసి అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యంపైన కప్పుకోవడానికి కనీసం టార్పాలిన్స్ కూడా లేవని, గన్ని సంచుల కొరత,సెంటర్ ఇంచార్జిల నిర్లక్ష్యం మూలంగా ధాన్యం కల్లాల్లోనే ఉందని,రైతులు అనేక అవస్థలుపడుతున్న సంబంధిత అధికారులు స్పందించడం లేదని, ఇకనైనా ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు స్పందించి ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** రైతు గోస బీజేపీ భరోసా యాత్ర భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూరు రైతు వేదిక వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రం చేరుకొని అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బిజెపి పార్టీ నాయకులు రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న బీజేపీ పార్టీ నాయకులు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకేపీ కేంద్రాల వద్ద రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ట్రార్పాలిన్ , గన్ని సంచులు సకాలంలో రైతులకు అందివ్వాలి తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యానికి మద్దతు ధర కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు పౌరసరఫరాల శాఖ మంత్రి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల్లో రైతు భరోసా యాత్ర ముగుస్తుంది రైతుల ఇచ్చిన హామీలను అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిలువ ఉన్న ధాన్యం ఎంత మీరు కొన్న ధాన్యం ఎంత అన్ని విషయాలపై హైదరాబాద్ లో మేము చర్చకు సిద్ధం మీరు చర్చలకు రండి ఎక్కడైనా చర్చించడానికి మేము సిద్ధం



అని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎంపీలు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు ఎమ్మెల్యేలు పైడి రాకేష్ రెడ్డి, కాటిపల్లి వెంకట రమణా రెడ్డి , రామారావు పటేల్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు బసవ తారక రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భూపాలపల్లి ఇంచార్జి చందుపట్ల కీర్తి రెడ్డి,జిల్లా అధ్యక్షులు నిషిదర్ రెడ్డి పాపన్న అరుణ్ రావు రాకేష్ రెడ్డి దొంగల రాజేందర్ కన్నం జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ శాఖ ఏడితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆర్డీఓ వెంకన్న



**పరకాల, నేటిధాత్రి:** పరకాల డివిజన్ పరిధిలో అగ్ని ప్రమాదాల నివారణపై పరకాల ఆర్డీఓ డి.ఎస్.వెంకన్న బుధవారం వ్యవసాయ శాఖ ఏడితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. వరి కొయ్యలు,మెక్కజొన్న కొయ్యలు, పొలాల్లోని వ్యవసాయ అవశేషాలకు నిప్పు అంటించవద్దని రైతులకు సూచించారు. అగ్ని ప్రమాదాల వల్ల పంటలు పూర్తిగా దగ్ధమై రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితులు వస్తాయని తెలిపారు. నిర్లక్ష్యంగా మంటలు వేయడం,చెత్త దహనం చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉంటాయని హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చివేయడం వల్ల భూమి సారవంతత దెబ్బతినడంతో పాటు పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని పేర్కొన్నారు. రైతులు సహజ పద్ధతుల్లో పంట అవశేషాలను నిర్వహించాలని సూచించారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని, గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

## తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ లో కార్మికుడు మృతి

### కార్మికుడి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.....సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్....




**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ లో విధులు నిర్వహిస్తూ హార్ట్ స్ట్రోక్ తో మరణించిన కార్మికుడి మృతదేహాన్ని సందర్శించిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఎం ఆర్ కంపెనీ నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ లో కోండ్ర వెంకటేష్ అనే కార్మికుడు గత 5 సంవత్సరాలుగా గ్రేడర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తుండగా ఈరోజు విధుల్లోనే హార్ట్ స్ట్రోక్ తో మరణించాడని తదనంతరం విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వంద పడకలలో తీసుకొచ్చారని యాజమాన్యం కార్మికుడి మృతి పట్ల పూర్తిస్థాయి నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇప్పటికే కార్మికుడు మృతికి పూర్తి బాధ్యత వహించాల్సిన ఎఎంఆర్ కంపెనీ యాజమాన్యం పెద్దలు కనీసం మృతదేహాన్ని సందర్శించిన దాఖలా లేవని సేఫ్టీ ఆఫీసర్లను పంపి కుటుంబ సభ్యులను మభ్యపెట్టే విధంగా నిర్లక్ష్య వ్యవహార శైలిని ప్రదర్శిస్తున్నారని కార్మికుడి మృతికి పూర్తిస్థాయి బాధ్యత కంపెనీ యాజమాన్యం తీసుకోవాలని తక్షణమే ఆ కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ప్రకటన తక్షణమే కంపెనీ యాజమాన్యం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కంపెనీ యాజమాన్యం ఇదే నిర్లక్ష్య వైఖరి కొనసాగించి ఆ మృతుడి కుటుంబాన్ని ఆదుకోకపోతే సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీసీకే యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు ఆత్కూరి శ్రీకాంత్ నాయకులు బుర్ర స్వాతి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన చిన్నారిని తల్లికి అప్పగించిన దామెర పోలీసులు



**దామెర, నేటిధాత్రి:** హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో తప్పిపోయిన చిన్నారిని పోలీసులు గుర్తించి తల్లికి అప్పగించిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. సీతారాంపురం,పరకాలకు చెందిన మొర్రి మౌనిక భర్త తిరుపతి దంపతుల కుమార్తె తన్సిక(3)మధ్యాహ్నం సమయంలో దామెర మండల కేంద్రంలో చుట్టుపక్కల పిల్లలతో ఆడుకుంటూ కనిపించకుండా పోయింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆందోళన చెందగా సమాచారం అందుకున్న దామెర పోలీసులు వెంటనే స్పందించారు. పోలీసులు గ్రామంలో వివిధ ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టి చిన్నారిని గుర్తించారు. అనంతరం చిన్నారి తన్సికను సురక్షితంగా తల్లి మొర్రి మౌనికకుఅప్పగించారు. చిన్నారిని త్వరితగతిన గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించిన దామెర పోలీసులను స్థానికులు అభినందించారు.

## అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

### సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించిన శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డి



**దామెర, నేటిధాత్రి:** ప్రజల భద్రత,నేరాల నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని శాయంపేట సీఐ వై.సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఏదైనా సంఘటన జరిగిన సమయంలో సీసీ కెమెరాల దృశ్యాలు నేరస్తులను గుర్తించడంలో పోలీసులకు ఎంతో సహాయపడతాయని వివరించారు. గ్రామస్థుల సహకారంతో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన కొన్ని గ్రామాల సర్పంచ్‌లు సీసీ కెమెరాల మరమ్మత్తులు చేపట్టడంతో పాటు కొత్త సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. సీసీ కెమెరాల టెక్నీషియన్ అనిల్‌కు అవసరమైన నగదు అందజేసినట్లు తెలిపారు. గ్రామాల్లో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ సూచించారు.

## శాయంపేటలో ఘనంగా నెహ్రూ వర్ధంతి



### నవభారత శిల్పికి నివా ళులు...కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ కార్యాలయం లో ఘనంగా నెహ్రూ వర్ధంతి జరుపుకున్నారు. ఆధునిక భారతదేశ నిర్మాణానికి మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఎంతో కృషి చేశారు. నెహ్రూ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మాలవేసి నివా ళులర్పించారు. సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ17 సంవత్సరాలు దేశ ప్రధానిగా ప్రజాస్వామ్య, లౌకిక, సామ్య వాద పరిరక్షణ కోసం నెహ్రూ కృషి చేశారన్నారు. పంచశీల ప్రబోధకుడిగా, అలీనోద్యమ పితామహుడిగా, పంచవర్ష ప్రణాళికల ప్రాణదాతగా చరిత్ర సృష్టించాడన్నారు. నవభారతావనికి శాస్త్రీయ దృష్టి కల్పిస్తూ, శాస్త్ర, సాంకే తిక ప్రగతికి నెహ్రూ పునా దులు వేశారని, సాగునీటి ప్రాజెక్టులు, కర్మాగారాలు ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించిన దార్శనికుడు నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, డిసిసి ఉపాధ్య క్షుడు పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు చిందం రవి, డీటి రెడ్డి, మామిడిపల్లి సాంబ య్య, మారపల్లి కట్టయ్య, మసికే కుమారస్వామి, పల్లె బోయిన రాజు, వినుకొండ శంకరాచారి పాల్గొన్నారు.

## తాటి చెట్టు నుంచి పడి గీత కార్మికుడు గాయాలు



**పరకాల, నేటిధాత్రి:** హనుమకొండ జిల్లా పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామంలో గీత వృత్తిలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బండి రమేష్ (38)తండ్రి వెంకటయ్య, కల్లు గీత వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతని కాలు విరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గాయపడిన రమేష్‌ను వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది. గీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని తగిన ఎక్స్‌గ్రేషియా అందించాలని తోటి గీత కార్మికులు కోరారు. ప్రమాద సమయంలో కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

## కనీస వేతనం అమలు చేయాలి



### డీఎంఈ కార్యాలయం వద్ద ధర్నా.....సిఐటియు ఉపాధ్యక్షులు ముషం రమేష్...

**సిరిసిల్ల, నేటిధాత్రి:** సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు కనీస వేతనం రూ. 26,వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని డీఎంఈ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాకు సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ముశం రమేష్ మాట్లాడుతూ, కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలకు సేవలందించిన కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. ఎన్నో రోజులుగా కనీస వేతనం అమలు చేయాలని పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అలాగే కాంట్రాక్టర్లు కార్మికుల పీఎఫ్ నిధుల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్మికుల జీతాల నుంచి డబ్బులు వసూలు చేసి పీఎఫ్ ఖాతాల్లో సక్రమంగా జమ చేయడం లేదని, ప్రభుత్వం తెలిసినా చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఒకవైపు కాంట్రాక్టర్ల దోపిడీ, మరోవైపు కనీస వేతనాలు లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో నిరవధిక సమ్మెకు వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సదానందం, గోడిశాల తిరుపతి, ఎర్ర రమేష్, తడగొండ విజయ్ కుమార్, పండుగ వెంకటేష్, మచ్చ కాళిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులపై అవగాహన



**ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి:** ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో పనులు చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి లైంగిక వేధింపుల గురించి అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కార్మిక శాఖ సమన్వయంతో పని ప్రదేశాలలో గౌరవం మరియు భద్రత ప్రైవేటు సంస్థలలో జూశీంప్త్ర చట్టం 2013 పైన అవగాహన కల్పించడం జరిగింది, మహిళా కూలీలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాపల్లి రవళి, ఉప సర్పంచ్ రాపెల్లి మహేష్, అంగన్వాడీ టీచర్ సుందరగిరి గంగామణి, కారోబార్ వడ్డేపల్లి శ్రీనివాస్, ఉపాధి హామీ సిబ్బంది చీకట్ల వేణు, శ్రీరామ్ మహేష్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సోద



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు,మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా రామకృష్ణ పలు మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరకాల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డుకు చెందిన బండి రమేష్ గౌడ్,కృష్ణ,చంద్రమౌళి ల తల్లిదండ్రులు కీ.శే.బండి నర్సయ్య గౌడ్,లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే 20వ వార్డుకు చెందిన తెప్ప కన్నయ్య తల్లి కీ.శే.తెప్ప లక్ష్మి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మార్క రఘుపతి గౌడ్,రిపోర్టర్ బండి కుమార్ గౌడ్,నాయకులు మునిగంటి విష్ణువర్ధన్,బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో తాగినీటి కొరత రాకుండా బోర్లు బాగు చేయిస్తున్న సర్పంచ్ మందుల నాగయ్య



**కోదాడ, నేటిధాత్రి:** కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఎండాకాలంలో గ్రామస్తులకు త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామంలోని పాత బోర్లను మరమ్మతులు చేయిస్తూ, మోటార్లు సరి చేయిస్తున్నారు. అలాగే త్రాగునీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి నిరంతరాయంగా నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# బల్గూరి గణేష్ హత్య కేసు: హరారి లో ఉన్న ఏ1 ముద్దాయి అరెస్ట్.

## సాంకేతిక ఆధారాలతో నేరస్థలను గుర్తించిన పోలీసు బృందం.. కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి....



**కోదాడ, నేటిధాత్రి:** మండల పరిధిలోని గణపవరం గ్రామ బల్గూరి గణేష్ హత్య కేసు ఏ1 నిందితుడిని పోలీసులు టెక్నికల్ ఆధారాలతో అరెస్టు చేసి బుధవారం కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశంలో డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి వివరాలు వెల్లడిస్తూ మాట్లాడుతూ. గణపవరం గ్రామ శివారులో బీఖ్యా తండా రోడ్డుకు సమీపంలోని వ్యవసాయ భూమిలో యువకుడు హత్య విషయం తెలిసిందే. ఈ సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు క్లూస్ టీం ప్రత్యేక పోలీస్ బృందాలు శాస్త్రీయ ఆధారాల సాంకేతిక సమాచారంతో దర్యాప్తు చేపట్టారు. విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం మృతుడు బల్గూరి గణేష్ అనే వ్యక్తి ఏ1 నిందితుడు సోమేష్ ఏకాంతంగా ఉన్నప్పుడు తీసుకున్న ఫోటోల విషయంలో విభేదాలు ఏర్పడ్డాయని. ఈ విషయంలో ఏ 1 బరెంకుల సోమేష్, తన స్నేహితుడు ఏ2 ఉదయ్ కిరణ్ సహాయంతో పతకం ప్రకారం మృతుడు గణేష్ తో 14వ తేదీ రాత్రి గణపవరం సమీపంలోని నిర్మానుష్యా ప్రదేశానికి పిలిపించడం జరిగిందని. అక్కడ ముందుగా సిద్ధం చేసుకున్న రాయితో తలపై బలంగా దాడి చేసి అనంతరం గొంతు బిగించి హత్య చేసి తర్వాత కత్తితో గొంతు కోసినట్లు విచారణలో వెల్లడింది. ఏ 1 తల్లిదండ్రులు ఏ 3 బర్రింకుల జ్యోతి ఏ 4 బర్రింకుల సాంబయ్యలు ఈ నేరానికి సహకరించడం జరిగిందని. ఈ దర్యాప్తులో భాగంగా పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ఏ1 బర్రింకుల సోమేష్ సాంబయ్య (24) హుజూర్నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ లో ఉంటున్న కిరాయి ఇంటి వద్ద ప్రధాన నిందితుడిని పట్టుకొని ఈ నేర విచారణలో తాను నేర ఒప్పుకున్నట్లు తనకు నిజంగానే ఏ 2, ఏ3, ఏ4 సహకరించినట్లు తెలిపారు. ఈ కేసు చేదనలో ప్రతిభ కనబరిచిన మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి, మేళచెరువు ఎస్సై నవీన్ కుమార్, చింతలపాలెం ఎస్సై పరమేష్, ఎం. రామారావు పోలీస్ సిబ్బంది లను జిల్లా ఎస్పీ నరసింహ అభినందించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చండి




**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని అతిథి అధ్యాపకుల సంఘం సభ్యులు దేవేందర్ ప్రభుత్వాన్ని కోరారు. అధ్యాపకుల ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల కోసం ఈ నెల 25 నుండి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుండి మొదలైన పాదయాత్ర భువనగిరి, ఘట్కేసర్, ఉప్పల్ కు ఈనెల 27న హైదరాబాద్ అసెంబ్లీ చేరుకుంది గన్ పార్క్ వద్ద ఏదైతే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో లో భాగంగా అతిథి అధ్యాపకులను ఆటో రెన్యువల్ చేసి, 12 నెలలతో కూడిన కన్సాల్డేటెడ్ పే ప్రతినెల 50 వేల వేతనాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందరూ అధ్యాపకులతో సమానంగా అతిధి అధ్యాపకులు పనిచేస్తున్న వారిపై ప్రభుత్వానికి గల అసమానత్వాన్ని దూరం చేయాలని, అతిథి అధ్యాపకులు కూడా ప్రభుత్వంలో ఒక భాగంగా గుర్తించాలని కోరారు. అతిథి ఆధ్యాపకుల న్యాయమైన డిమాండ్ల కోసం నిర్వహించిన పాదయాత్రకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఎంపీ ఈటెల రాజేందర్ తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత పరోక్షకంగా తెలంగాణ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ బ్రిజేష్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ టిడిఎల్పి ఫౌండర్ సిహెచ్ కిషోర్ కుమార్ గారు, తెలంగాణ కాక్రోచ్ జనతా పార్టీ ప్రత్యక్షంగాను మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 194 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు పాల్గొన్నారు.

# వనపర్తి తెలుగుదేశం పార్టీ మహానాడు వర్చువల్ ఫోగ్రాం లో నేతలు





**వనపర్తి, నేటిధాత్రి:** మంగళగిరి లో తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా ఏ పీ సీ ఎం నారా చంద్రబాబునాయుడు ఆన్లైన్ లో ప్రసంగం ప్రసారాన్ని వి సీ లో వనపర్తి జిల్లా కేంద్రం యాదవ సంఘం భవనంలో మంగళగిరి నుండి మహానాడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఏపీ మంత్రులు నార లోకేష్ తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొని ప్రసంగించారు ఈ ప్రసంగంలో ఎపి సీ ఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ స్త్రీశక్తి మహిళలు సమాజంలో ఎదగడానికి తెలుగుదేశం పార్టీ వారికి స్థానం కల్పించిందని వారికి రాజకీయంగా స్థానం కల్పించామని చెప్పారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగినందుకు ఇంధనం ఆదా చేయడానికి వాహనాల సమస్య 2 రోజులు మాత్రమే మహానాడు కుదించామని ఆయన చెప్పారు తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో యువకులకు ప్రత్యేక రాజకీయం కల్పిస్తూ పర్యా పర్యావరణ పరిరక్షణ కొరకు ఏ పీ తెలంగాణ రాష్ట్రంలో వర్చువల్ ఆన్లైన్ ప్రోగ్రాం ఏర్పాటు చేశామని చెప్పారు . మహానాడులో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు బక్కని నరసింహులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు అదేవిధంగా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సహకారంతో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేస్తామని కార్యకర్తలకు అండగా ఉంటామని చెప్పారు హైదరాబాద్ ఎల్బీనగర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత అరవింద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలంగాణ పుట్టిందని మూడుసార్లు అధికారంలోకి వచ్చిందని దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సేవలు అందించి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్ నాయుడు నేతలు పులిజాల చంద్రశేఖర్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బి రాములు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాగితాల లక్ష్మయ్య న్యాయవాది షాకీర్ హుస్సేన్ కొత్తకోళ్ల శంకర్ డి బాలరాజ్ హోటల్ బలరాం ఎండి దస్తగిరి ఉపేందర్ రామన్ గౌడ్ సీతారా అప్పాయిపల్లి బాలయ్య ఆవుల శ్రీను బండారి యాదయ్య కల్వకుర్తి రాజు గౌడ్ అలంపూర్ ఆంజనేయులు అచ్చంపేట గణేష్ నాగర్ కర్నూల్ కొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారని డి బాలరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు యాదవ సంఘం భవనంలో 28 న కూడా తెలుగుదేశం పార్టీ మహానాడు వర్చువల్ ఆన్లైన్ ఫోగ్రాం ఉంటుందని ఆయన తెలిపారు మంగళగిరి నుండి మహానాడులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేతల ప్రసంగం వర్చువల్ ఆన్లైన్ ప్రోగ్రాం ఉంటుందని తెలుగుదేశం పార్టీ నేతలు అభిమానులు పాల్గొనలని వారు కోరారు

# ఇరవై నాలుగు గంటల్లో చైన్ స్నాచింగ్ కేసును చేదించిన ఆర్కేపి పోలీస్



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** 4 గంటల్లో చైన్ స్నాచింగ్ కేసును రామకృష్ణాపూర్ పట్టణ పోలీసులు చేదించారు. చైన్ స్నాచింగ్ కేసు వివరాలను మందమర్రి సిఐ పర్స రమేష్ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో వెల్లడించారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ ఏరియా కు చెందిన రాయమల్లక్క వారి ఇంటిలో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు బంగారం పుస్తెల తాడు దొంగలించుకపోయారని బాధితీరాలు ఆర్కేపి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ జె శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలిస్తుండగా అనుమానం ఉన్న నిందితులు గజ్జి శ్యామ్, రమ ఇద్దరు దొంగతనం చేసిన సొత్తును అమ్మడానికి మంచిర్యాలకు వెళుతున్న సందర్భంగా వారిని పట్టుకొని విచారించగా పుస్తెలతాడు దొంగలించినట్లు అంగీకరించడంతో దొంగలించిన సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 24 గంటల్లో చైన్ స్నాచింగ్ కేసును చేదించిన పట్టణ ఎస్సై జె శ్రీధర్,పోలీస్ సిబ్బందిని మందమర్రి సిఐ పర్స రమేష్ అభినందించారు.

# సిపిఆర్ఎంఎస్ కార్డు లేకున్నా ఉచిత వైద్యం అందించాలి. బీఎంఎస్



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సిపిఆర్ఎంఎస్ కార్డు లేకుండానే సింగరేణి దవాఖానాల్లో ఉచిత వైద్యం అందించాలని సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్--బీఎంఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం సింగరేణి భవన్‌లో సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రును సీఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద రమాకాంత్, అడ్వైజర్ పులి రాజ్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. పెన్షనర్లకు ప్రత్యేక వైద్య వ్యవస్థ ఏర్పాటు, మూడు నెలల మందులను ఒకేసారి అందించడం, 45 రోజుల్లో మెడికల్ బిల్లుల రీయింబర్స్‌మెంట్, సమీప మెడికల్ షాపుల ద్వారా మందుల పంపిణీ, సిపిఆర్ఎంఎస్ పరిమితిని రూ. 8 లక్షల నుంచి రూ. 15 లక్షలకు పెంపు తదితర అంశాలపై చర్చించారు. సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని డైరెక్టర్ గౌతమ్ పొట్రు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

# బాల్క సుమన్‌పై సుమోటో కేసు నమోదు చేయాలి ఐఎన్టీయూసీ



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** సింగరేణి సంస్థ ఆస్తులు, రైల్వే పట్టాల విధ్వంసాలకు అమాయక ప్రజలను ప్రేరేపించిన బాల్క సుమన్ పై సుమోటో కేసు నమోదు చేయాలని ఐఎన్టియుసి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం శ్రీరాంపూర్ ఐఎన్టియుసి యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు మాట్లాడుతూ.. 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సింగరేణి సంస్థ మిగులు బడ్జెట్ సుమారు రూ. 11,500 కోట్లను దుర్వినియోగం చేసి, రూ. 39 వేల కోట్ల బకాయిల భారం మోపి సంస్థ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ చేపట్టే నిరసన కార్యక్రమాలకు రైతులు, ప్రజలు సహకరించడం లేదనే ఆవేదనతో పార్టీ క్యాడర్‌ను హింసాత్మక చర్యలకు ప్రేరేపిస్తూ, సింగరేణి మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయం, హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లపై దాడులు చేసి తగులబెట్టాలని, రైలు రోకో పేరుతో రైల్వే పట్టాలను ధ్వంసం చేయాలని, మిలిటెంట్ కార్యాచరణ చేపట్టాలని, అవసరమైతే జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపునివ్వడం అత్యంత బాధ్యతారాహిత్య చర్య అని విమర్శించారు. సింగరేణి కార్మికులు, ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధి ఇలాంటి విధ్వంసకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, సింగరేణి ఆస్తులను ధ్వంసం చేయాలని పిలుపునివ్వడం నీతిమాలిన చర్యగా అభివర్ణించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఓపెన్ కాస్ట్ గనులను రద్దు చేసి అండర్‌గ్రౌండ్ గనులు ఏర్పాటు చేస్తామని, కాంట్రాక్టీకరణను రద్దు చేసి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి, సింగరేణి కార్మికులను, స్థానిక ప్రజలను మభ్యపెట్టి పదేళ్ల పాటు అధికారంలో కొనసాగి చివరకు సంస్థను ఆర్థికంగా దెబ్బతీశారని విమర్శించారు. గతంలో బాల్క సుమన్ పిలుపుమేరకు శ్రీరాంపూర్ ఏరియాలో అప్పటి గుర్తింపు సంఘం- తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు యాజమాన్యాన్ని ఎదిరించిన సందర్భంలో, యాజమాన్యం క్రమశిక్షణ చర్యల పేరుతో వారిని ఇతర ఏరియాలకు బదిలీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సమయంలో ఇదే బాల్క సుమన్ ఆ నాయకులకు ఎలాంటి సహాయం చేయలేని పరిస్థితి ఏర్పడిందని, బదిలీకి గురైన కార్మికులు ఇప్పటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ దూరప్రాంతాల్లో విధులు కొనసాగిస్తున్న విషయం సింగరేణి, టీబీజీకేఎస్ క్యాడర్ కు తెలిసినదే నన్నారు. పెద్దపల్లి ఎంపీగా పోటీ చేసిన సమయంలో రెండు జతల బట్టలు కూడా లేని సాధారణ జీవితం గడిపిన బాల్క సుమన్, ఈరోజు వందల కోట్ల ఆస్తులకు అధిపతిగా మారి అహంకారంతో సింగరేణి, రైల్వే ఆస్తులను తగులబెట్టాలని పిలుపునివ్వడం దురదృష్టకరమన్నారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన పత్రికా కథనాలు, మీడియా రికార్డులను ప్రభుత్వం సుమోటోగా స్వీకరించి బాల్క సుమన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఐఎన్టీయూసీ యూనియన్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు సిహెచ్ భీమ్ రావు, కలవేని శ్యామ్, గరిగస్వామి, పి. తిరుపతి రాజు, పేరం రమేష్, జీవన్ జోయల్, ఏనుగు రవీందర్ రెడ్డి, సిహెచ్ అశోక్, లేగల శ్రీనివాస్, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, పిన్నింటి మల్లారెడ్డి, రెక్కల గోపాల్ రెడ్డి, పి. వెంకటేశ్వర్లు, జీవన్ రావు, కారుకూరి ప్రేమ్ పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లి మండల కేంద్రంలో భారతదేశ తొలి ప్రధాని వర్ధంతి వేడుకలు...



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ. భారతదేశంలో తెల్లదొరలను తరిమికొట్టి భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన. వారిలో మొదటి భారత దేశ ప్రధాన మంత్రిగా జవహర్ లాల్ నెహ్రూ చేసిన సేవలను కొనియాడుతూ. భారతదేశంలో ఆయన చేసిన అనేక సంస్కరణలు అభివృద్ధి పలాలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి భారతదేశంలోని మొదటి దేశ ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు చేశారని ఈ సందర్భంగా తెలియజేస్తూ తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి జయంతి వేడుకలను. ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్. తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీ రాజశీ. మండపల్లి సర్పంచ్ గాదగోని సాగర్. లింగాల భూపతి. పెద్దూరు తిరుపతి. శ్రీకాంత్ గౌడ్. ఎగుర్ల ప్రశాంత్. సుద్దాల శ్రీనివాస్. మధుకర్. భరత్ గౌడ్. పొన్నాల పరుశురాములు. రాపల్లి ఆనందం. వాసు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వం



## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నెక్కొండ, నేటిధాత్రి:** పేదలకు గృహాలు నిర్మించి ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన చెరుకు రాజు--సునీతల నూతన గృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిజమైన పేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందన్నారు. గ్రామం, మండలం, జిల్లా స్థాయిలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా గృహాలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి నాయకత్వంలో సంక్షేమ--అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. పనికర గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. బస్టాండ్ నుండి ఎరుకలవాడ వరకు త్వరలో సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామని, గ్రామంలో బతుకమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామస్తులు రామాలయ నిర్మాణ కమిటీ ఏర్పాటు చేసి ముందుకు వస్తే ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని చెప్పారు. గ్రామాభివృద్ధి పనుల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరవేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమల్ చౌహాన్, మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, చల్లా శ్రీపాల్ రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, ఆవుల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ కొల లక్ష్మణ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చెరుకు యాకయ్య, ఉపసర్పంచ్ కొత్త రవీందర్ రెడ్డి, దేసూ కుమారస్వామి గన్నేపల్లి రాంరెడ్డి, రామసహాయం ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా సిరి ఫౌండేషన్..



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** రామకృష్ణాపూర్ పట్టణంలోని అశోక్ నగర్ ఏరియాలో గల పేద కుటుంబానికి చెందిన భాస్కర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబానికి సిరి ఫౌండేషన్ అండగా నిలిచింది. భాస్కర్ మంచిర్యాలలోని మొబైల్ షాప్ లో పనిచేసేవారని భాస్కర్ కు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని, భాస్కర్ మరణంతో కుటుంబం శోకసముద్రంలో నిలిచిన నేపథ్యంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సరిగమల తిరుపతి, అధ్యక్షులు కడగొండ సాయి తెలిపారు. ఇంకెవరైనా దాతలు ఉన్నట్లయితే భాస్కర్ కుటుంబానికి సహాయం అందించి వారి కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శేఖర్, సచిన్, నవీన్, రామ్ బిఆర్ఎస్ యూత్ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలంలో చుట్టుపక్కల గ్రామంలో నిన్న కురిసిన అకస్మిక వర్షానికి ఆయా ఐకెపి సెంటర్లు ధాన్యం వర్షపు నీరుతో తడిసిపోవడంతో రైతులు ఎటువంటి నిరుత్సాహ పడకుండా ఉండాలని ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని. అందువల్ల రైతులు ఎవరు ఇబ్బందులు గురికా వద్దని తెలియజేస్తూ. ధాన్యం కొనుగోలు కొంచెం జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే ఇందులో వాహనాల సమస్యలు హమాలీల సమస్యలు అందుబాటులో వారు లేకపోవడంతో ఇటువంటి సమస్యలు తలెత్తుతుందని. జిల్లా కలెక్టర్ కూడా స్పందించి ఐకెపి సెంటర్ల నుండి రైస్ మిల్లలకు దాన్యం తరలించడానికి వాహనాలు సమకూర్చాలని. ఆదేశించడం జరిగిందని ఏది ఏమైనా ఇది రైతు ప్రభుత్వం కనుక రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా ప్రభుత్వమే అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం ప్రతి చివరి గింజ వరకు కొనడం జరుగుతుందని ప్రభుత్వపరంగా రైతులకు హామీ ఇవ్వడం జరిగిందని కనుక రైతులు ఎవరు అధైర్య పడకుండా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్ గౌడ్. తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మి రాజశీ. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరశురాములు. రాపల్లి ఆనందం. అంతయ్య. రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



## మైండ్ డైట్‌తో జీవనశైలి వ్యాధులకు చెక్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆధునిక జీవనశైలితో వ్యాధుల ముప్పు పెరిగిపోతుండటంతో పెద్దసంఖ్యలో ప్రజలు తమ ఆరోగ్య అలవాట్లను (Health Tips) మార్చుకుంటూ కఠిన ఆహార నియమాలు, డైట్ ప్లాన్‌లను అనుసరిస్తున్నారు. కీటో నుంచి డ్యాష్, మైండ్, మెడిటేర్రేనియన్ వంటి ఎన్నో డైట్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కొక్కరి ఫిట్‌నెస్ లక్ష్యాలు, ఆరోగ్యపరమైన అంశాల ఆధారంగా ఒక్కో డైట్ ప్లాన్ అనుసరించాల్సి ఉంటుంది. ప్రతి డైట్ ప్లాన్‌కూ ప్రయోజనాలతో పాటు ప్రతికూలతలూ ఉండటంతో పలువరు తరచూ తమ డైట్ ప్లాన్‌లను మార్చుతుంటారు.
ఇక హృద్రోగం నుంచి మధుమేహం, అధిక రక్తపోటు వరకూ పలు వ్యాధులను నివారించడంతో పాటు నియంత్రించే శక్తి కలిగిన డైట్‌గా మైండ్ డైట్ ప్రాచుర్యం పొందుతోంది. మెడిటెర్రేనియన్, డ్యాష్ డైట్లను మేళవిస్తూ కొన్ని మార్పులతో మైండ్ డైట్ ముందుకొచ్చింది. ఈ డైట్ ప్లాన్ ప్రధానంగా మొక్కల ఆధారిత ఆహారంతో డిజైన్ చేయబడింది. ఈ డైట్‌లో జంతు సంబంధ ఆహారాన్ని పరిమితం చేయడం, సంతృప్త కొవ్వులు, అదనపు చక్కెరలతో కూడిన ఆహారానికి దూరంగా ఉండాలి. ఇక మైండ్ డైట్ ప్రధానంగా బరువు తగ్గడంపై కాకుండా గుండె ఆరోగ్యం, మధుమేహం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంపై ఫోకస్ చేస్తుంది. నిర్ధిష్ట క్యాన్సర్ల నివారణకు మైండ్ డైట్ ఉపకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మైండ్ డైట్‌లో మనం తీసుకునే ఆహారం మితంగా ఉండటంపై ఫోకస్ పెట్టాల్సి ఉంటుంది. మైండ్ డైట్‌ను అనుసరించడంతో శరీరంలో వాపు ప్రక్రియను నివారించవచ్చు. ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, మినరల్స్, ఫైటో కెమికల్స్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన ప్లాంట్ బేస్డ్ ఆహారంతో హృద్రోగాల ముప్పు తగ్గుతుంది. కొలెస్ట్రాల్ కూడా తగ్గడంతో పాటు మధుమేహం, ఊబకాయం, రక్తపోటు వంటి సమస్యలు అదుపులోకి వస్తాయి.

## పచ్చికొబ్బరి చేసేమేలు తెలుసా..?



పచ్చి కొబ్బరి..! కొంతమంది ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే, కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. కానీ, నిపుణులు మాత్రం పచ్చి కొబ్బరితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు. పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్ గా పని చేస్తుందని, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మ, జుట్టు సమస్యలను తగ్గించడంలో తోడ్పడుతుందని సూచిస్తున్నారు. మరి పచ్చి కొబ్బరితో ఉండే ఆ లాభాలేమిటో ఒకసారి తెలుసుకుందామా..?
రోగ నిరోధక శక్తి
పచ్చి కొబ్బరిని వీలైనప్పుడల్లా తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

### మంచి కొలెస్ట్రాల్

పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

### జీర్ణ శక్తి

పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

### అదుపులో థైరాయిడ్

చాలా మంది థైరాయిడ్ సమస్యతో బాధ పడుతూంటారు. ఇలాంటి వారికి పచ్చి కొబ్బరి బాగా సాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే పోషకాలు థైరాయిడ్ ను తగ్గిస్తాయి.

### మెదడు ఆరోగ్యం

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

### పిల్లల ఎదుగుదలకు

ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరిలో వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దాంతో పిల్లల్లో ఎదుగుదల చక్కగా ఉంటుంది. రక్త హీనత సమస్య తగ్గుతుంది. అలాగే చిన్న వయసులోనే ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. కావాల్సిన శక్తి లభిస్తుంది.

### చర్మం, కేశాల ఆరోగ్యం

పచ్చి కొబ్బరి తరచూ తినడం వల్ల చర్మం, కేశాలు ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతమవుతుంది. వృద్ధాప్య ఛాయలు దరి చేరకుండా ఉంటాయి. జుట్టు రాలడం ఆగిపోతుంది.

## ఉపవాస వేళ ఇలా చేస్తే ఆరోగ్యకరం..!





**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
రోజు ఉపవాసం ఉండే భక్తులు కొన్ని సూచనలు పాటించాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉపవాసం ద్వారా శరీరం డీటాక్సిఫికేషన్ అవడంతో పాటు బరువు పెరగకుండా చూసుకోవడం, జీవక్రియల వేగం పెరగడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అయితే ఆరోగ్యపరమైన సమస్యలు దరిచేరకుండా ఉపవాసం చేయడం మేలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పండుగల సమయంలో ఉపవాస వేళ ఎంపిక చేసుకునే ఆహార పదార్థాల విషయంలో జాగ్రత్త వహించాలి.
ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఉపవాస దీక్షకు ముందు ఉపవాసం ముగిసిన తర్వాత తీసుకోవాలి. ఎనర్జీని రోజంతా కొనసాగించేందుకు బాదం, పనీర్, కర్డ్, నట్స్ వంటివి తీసుకోవాలి. బాదంలో ప్రతి 30 గ్రాముల్లో 6 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఇవి ట్రాన్స్‌ఫాట్స్ లేకుండా, ఆరోగ్యకర మోనోఅన్‌శాట్యురేటెడ్ కొవ్వులను కలిగిఉంటాయి. బాదం గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు చర్మం మెరిసేందుకు, మధుమేహ నియంత్రణకు మేలు చేస్తాయి.
ఉపవాసం విరమించే క్రమంలో ముందుగా నీరు తీసుకుని ఆపై తేలికపాటి ఆహారం తీసుకోవాలి. ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన సమతులాహారం తీసుకోవాలి. పండుగ వేళ స్వీట్లు అతిగా తింటే రక్తంలో షుగర్ లెవెల్స్ పెరిగే ముప్పు ఉండటంతో డేట్స్ వంటి సహజమైన స్వీటెనర్స్ తీసుకోవడం మేలు. ఉపవాసం ఉండే సమయంలో శరీ
శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలి. తగినంత నీరు తరచూ తీసుకోవాలి.

## అరటి ఆకుల్లో భోజనం చేస్తే శరీరానికి ఎంత మేలంటే..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
అరటి ఆకుల్లో భోజనం చేయడం భారతీయుల్లో అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఆధునిక బిజీ లైఫ్‌లో అరిటాకు భోజనాలు అరుదైనా ఇప్పటికీ పల్లెల్లో, పండుగలు, శుభకార్యాల్లో అరటి ఆకుల్లో భోజనం వడ్డించడం చూస్తుంటాం. అరటి ఆకును ప్లేట్‌లా ఉపయోగిస్తూ ఆహార పదార్థాలను వడ్డించడం దక్షిణాసియా దేశాల్లోనూ సంప్రదాయంగా వస్తోంది. అరటి ఆకులు సహజసిద్ధమైనవే కాకుండా బయోడీగ్రేడబుల్, విస్తృతంగా అందుబాటులో ఉండటం, పర్యావరణహితమైనవి కావడంతో వీటి వాడకం మేలైనదని నిపుణులు చెబుతున్నారు.
అంతేకాకుండా అరటి ఆకులు వాటర్ ప్రూఫ్ కావడంతో వీటిలో భోజనం చేయడం సౌకర్యవంతంగా ఉంటుంది. అరటి ఆకులో భోజనం చేయడం వంటకాల రుచిని, ఫ్లేవర్‌ను పెంచుతుంది. ఇక అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా ప్రయోజనాలను పరిశీలిస్తే అరటి ఆకులు సహజమైన డిస్‌ఇన్ఫెక్టెంట్‌గా చెబుతారు. ఇవి ఆహారంలో ఉన్న హానికారక బ్యాక్టీరియా నశించేలా చేస్తాయి.
అరటి ఆకుల్లో పాలీఫెనాల్స్, విటమిన్ ఏ, విటమిన్ సీ వంటి అత్యవసర పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. అరటి ఆకుపై భోజనం వడ్డించగానే



ఆకులోఉండే ఈ పోషకాల్లో కొన్ని ఆహారంలోకి చేరతాయి. కొన్ని సింథటిక్ ప్లేట్లతో పోలిస్తే అరటి ఆకులు ఎలాంటి టాక్సిన్స్‌ను, హానికారక కెమికల్స్‌ను ఆహారంలోకి విడుదల చేయవు. అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అరటి ఆకుల్లో ఉండే పాలీఫెనాల్స్ డైజెస్టివ్ ఎంజైమ్స్‌ను ప్రేరేపించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరిచి పోషకాలను మెరుగ్గా గ్రహించేలా చేస్తాయి.

## హెల్దీ పావ్‌బాజీ ఇలా ట్రై చేయండి..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
పావ్‌బాజీ అంటే పిల్లలు, పెద్దలు అందరూ ఇష్టంగా తింటారు. అయితే ఇందులో వెన్న అధికంగా వాడటంతో పోషకాహార విలువల పరంగా దీనికి తక్కువ రేటింగ్ ఇస్తారు. దీన్ని తరచూ తింటే బరువు పెరగడం నుంచి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.
అలాగని మన ఫేవరెట్ స్ట్రీట్ ఫుడ్‌ను పూర్తిగా పక్కనపెట్టాల్సిన పనిలేదు. ఎప్పుడైనా ఒకసారి పావ్‌బాజీని ఎంజాయ్ చేయవచ్చు. అయితే ఇంట్లోనే పావ్‌బాజీని తయారుచేసుకుని తీసుకుంటే ఎలాంటి సంకోచం లేకుండా ఎంచక్కా తినేయవచ్చు. రుచితో రాజీపడకుండానే పావ్‌బాజీని ఆరోగ్యకరమైన స్నాక్‌గా మనం ప్రిపేర్ చేసుకోవచ్చు.
స్ట్రీట్‌ఫుడ్‌లో పావ్‌బాజీ తయారీలో అధికంగా నెయ్యి, వెన్న వాడుతుంటారు. వీటిలో ఉండే అనారోగ్యకర కొవ్వులు శరీరానికి హాని చేస్తాయి. మైదాతో దీన్ని చేయడం వల్ల కొలెస్ట్రాల్ పెరగడం, బరువు పెరగడం వంటి ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతాయి. వీటన్నింటికీ చెక్ పెడుతూ టేస్టీ స్నాక్‌గా పావ్‌బాజీని ఇంట్లోనే ఇలా తయారుచేసుకుంటే ఎలాంటి సమస్యలు ఎదురవకుండా ఫేవరెట్ స్నాక్‌ను ఎంజాయ్ చేయవచ్చు.



- వెన్న వాడకాన్ని తగ్గించాలి
- అధికంగా కూరగాయల వాడకం
- మైదా బదులు గోధుమ పిండితో పావ్స్
- ఉప్పు వాడకం తగ్గించాలి
- సలాడ్‌తో కలిపి సర్వ్ చేయాలి

## ఈ ఆహారంతో ఒత్తైన జుట్టు మీ సొంతం

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆరోగ్యకరమైన ఒత్తైన వెంట్రుకలు కావాలని కోరుకోని వారుండరు. కొందరికి సహజంగా ఒత్తైన జుట్టు వస్తే మరికొందరు అందుకోసం చేయని ప్రయత్నం అంటూ ఉండదు. కేశ సంపద పెంచుకునేందుకు చాలామంది కేశ సంరక్షణ ప్రోడక్ట్స్‌పై పెద్దమొత్తంలో ఖర్చు చేస్తుంటారు.
అయితే కృత్రిమ ప్రోడక్ట్స్‌ను వాడటం కంటే సహజ ఉత్పత్తులు, పదార్థాలతో ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహార పదార్థాలతో మన వెంట్రుకల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చు. గుడ్ల నుంచి తృణధాన్యాలు, పాలకూర వంటి ఎన్నో ఫుడ్స్ కేశ సంరక్షణకు ఉపయోగపడతాయి. ఎగ్స్ ఆరోగ్యకరమైన కేశ సంపదను సమకూరుస్తాయి. ఎగ్స్‌లో ఉండే విటమిన్ ఏ, ఈ, బయోటిన్, ఫోలెట్ ఒత్తైన జుట్టుతో మెరిసేలా చేస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం, లేదా హెయిర్ మాస్క్‌లా వాటిని అప్లై చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చు. ఒత్తైన కేశాలను పొందాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలాంటే..



- ఎగ్స్
- నట్స్
- పాలకూర
- ఉసిరి
- డైరీ ప్రోడక్ట్స్

## మొక్కల ఆధారిత డైట్‌ను ఇలా సెట్ చేసుకోండి..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
ప్లాంట్ బేస్డ్ డైట్ పేరుకు తగ్గట్టే మొక్కల నుంచి సేకరించిన ఆహారం ఆరోగ్యానికి మేలైనదని పలువురు ఈ డైట్‌ను ఫాలో అవుతుంటారు. మాంసం, పౌల్ట్రీ, డైరీ ఉత్పత్తులను పక్కనపెట్టి మొక్కల ఆధారిత ఆహారాన్ని ఎంచుకునే వారు పెరుగుతున్నారు. ఈ తరహా ఆహార నియమాలను అనుసరించేవారు వారానికి తగిన ప్రణాళికతో ముందుకెళితే ఆహార పదార్థాల ఎంపిక సులువవుతుంది.
వీక్లీ మీల్ ప్లాన్ రూపొందించుకుని అందుకు అనుగుణంగా అవసరమైన పదార్థాలు, సామాగ్రిని సిద్ధం చేసుకోవాలి. వారంలో ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌కు ఏమేం తీసుకోవాలో ఎంపిక చేసుకోవడం మేలు. ఈ క్రమంలో పలు రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, మొక్కల ఆధారిత ప్రొటీన్లను భాగం చేసుకోవాలి. వారానికి సరిపడా అవసరమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు లిస్ట్ తయారుచేసుకోవాలి.



తాజా సరుకులను, తోఫు, లెంటిల్స్, నట్స్ వంటి మొక్కల ఆధారిత ప్రొటీన్‌లను సిద్ధం చేసుకోవాలి. ఇక ప్రాసెస్డ్ ఫుడ్ స్థానంలో పండ్లు, కూరగాయలు, హెూల్ గ్రెయిన్స్, నట్స్, సీడ్స్‌ను ఎంపిక చేసుకోవాలి. మీరు తీసుకునే మొక్కల ఆధారిత ఆహారంలో శరీరానికి అవసరమైన ప్రొటీన్, ఐరన్, క్యాల్షియం, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బీ12 వంటి పోషకాలు ఉండేలా చూసుకోవాలి.

## లెమన్ వాటర్ ఆరోగ్యానికి మేలు చేసినా పరిమితి మించితే..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నిమ్మరసం తీసుకుంటే బరువు తగ్గడం, జీర్ణవ్యవస్థ మెరుగవడడం నుంచి విటమిన్ సీ అందడం వరకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజాలు ఉన్నాయని చెబుతుంటారు. అయితే లెమన్ వాటర్‌ను మితంగా తాగుతూ ఆరోగ్య సమస్యలను బ్యాలెన్స్ చేస్తూ ఉండాలని అతిగా తీసుకుంటే ఆరోగ్యానికి అనర్ధదాయకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిమ్మరసం అతిగా తాగితే గ్యాస్, అసిడిటీ సమస్యలు ఉన్నవారికి మరింత ఇబ్బంది ఎదురవుతుంది.
నిమ్మకాయల్లో సిట్రిక్ యాసిడ్ ఉండటంతో ఎక్కువగా తీసుకుంటే అసిడిటీ లెవెల్స్ పెరిగి జీర్ణసమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇక లెమన్ వాటర్ రుచిగా ఉన్నా పంటి ఆరోగ్యానికి ఇది మంచిది కాదు. రోజూ నిమ్మరసం తీసుకుంటే అందులో ఉండే ఆమ్లాలు పన్నును మరింత సెన్సిటివ్‌గా మార్చుస్తాయి. ఎనామిల్‌ను కాపాడుకునేందుకు నిమ్మరసాన్ని తరచూ తీసుకోకుండా జాగ్రత్తపడాలి. లెమన్ వాటర్ తీసుకుంటే శరీరం డీహైడ్రేషన్‌కు లోనవదని చెబుతుంటారు. ఇది నిజమే అయినా నిమ్మరసం అధికంగా తీసుకుంటే ఇందుకు విరుద్ధమైన ఫలితాలు కనిపిస్తాయి. నిమ్మరసంలో ఉండే డీటాక్సిఫైయింగ్ పదార్థాలతో శరీరంలో కీలక ఎలక్ట్రోలైట్స్ విసర్జించబడి డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఇక లెమన్



వాటర్‌లో ఆమ్లాలు ఎక్కువగా ఉండటం వల్ల దీన్ని అధికంగా తీసుకుంటే ఎముకల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. నిమ్మరసాన్ని మితంగా తీసుకుంటే ఈ ఇబ్బందిని అధిగమించవచ్చు. నిమ్మరసం తీసుకుంటే కొందరిలో అల్సర్, హార్ట్‌బర్న్ వంటి ఇబ్బందులు తలెత్తవచ్చు. ఏదైనా లెమన్ వాటర్ పూర్తి ప్రయోజనాలను పొందాలంటే పరిమిత మోతాదులో తీసుకుంటూ సమతూకం పాటించడం మేలని నిపుణులు సూచిస్తున్నారు.

## మెగ్నీషియం లోపిస్తే శరీరంలో ఏం జరుగుతుంది..

### ఈ లోపానికి చెక్ పెట్టాలంటే..!

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
సమతులాహారం లోపిస్తే శరీరం పలు వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు లోనవుతుంది. హైపోమెగ్నీషిమియాగా పేరొందిన మెగ్నీషియం ) లోపంతో ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ప్రజలు బాధపడుతున్నారు. కండరాలు, నాడీ వ్యవస్థ పనితీరు, ఎనర్జీ ప్రొడక్షన్, ఎముకల ఆరోగ్యానికి మెగ్నీషియం తగిన మోతాదులో ఉండాలి.
మెగ్నీషియం లోపం తలెత్తితే ఒళ్లు నొప్పులు, తీవ్ర అలసట, బలహీనత, నీరసం, గుండె దడ, వాంతులు, వికారం, కుంగుబాటు, ఆస్టియోపొరోసిస్ వంటి లక్షణాలు వేధిస్తాయి. మెగ్నీషియం లోపాన్ని నివారించేందుకు ఆహారంలో మెగ్నీషియం తీసుకోవాలి. ఇది శరీరంలో ఆమ్లాలను ప్రేరేపించి మెగ్నీషియంను శరీరం సంగ్రహించేలా చేస్తుంది. మెగ్నీషియంతో పాటు క్యాల్షియం సప్లిమెంట్లను తీసుకోవడం నిలిపివేయాలి.
తగినంత నీరు తీసుకుంటే మెగ్నీషియంతో పాటు పోషకాలను శరీరం సంగ్రహిస్తుంది. ఒత్తిడిని తగ్గించుకోవడం, విటమిన్ డీ తగినంత తీసుకోవాలి. సూర్యరశ్మి సోకేలా చూసుకోవడం ద్వారా శరీరం




మెగ్నీషియంను సంగ్రహించుకునేలా చూసుకోవచ్చు. ప్రేవుల ఆరోగ్యం బాగాఉంటే మెగ్నీషియం సహా పోషకాలను శరీరం మెరుగ్గా గ్రహిస్తుంది. ప్రేవు

neti_dhatri Netidhatri TV netidhatri Netidhatri News








# "IF PALLAPU COMES, OUR LIVES WILL BECOME PEACEFUL AND BETTER."

## This time, we will ensure Pallapu Govardhan wins.

## Even if he contests as an Independent, we will make him an MLA.

## This is the voice being heard everywhere in Khairatabad.








## It is proof of the immense love people have for Pallapu Govardhan.

- He has supporters in every house and every lane.
- Pallapu has earned a reputation as a leader of the poor.
- Whenever he learns that someone is in trouble, he immediately reaches out to them.
- He always stands by the people and supports them.
- Even before entering politics, he carried out many social service activities.
- For the past 20 years, he has played a key role in the Bhagyanagar Ganesh Utsav Committee.
- He rose from the BC community and understands the struggles of poor people.
- He is a leader who never waited for opportunities to come to him.
- He is a Telangana movement activist.
- He fought in Hyderabad for the cause of Telangana.
- At a time when no one in the city came forward for Telangana, he stood and fought bravely.
- Khairatabad is known for its poor colonies and long-standing public issues.
- He is a leader who is always accessible to the people of Khairatabad.

- People themselves are requesting him to contest in the elections this time.
- There are leaders in Khairatabad who visit the public only when they hold positions.
- Many leaders do not even look at the people once they lose power.
- Apart from politics, they have no concern for public problems.
- Despite never holding any official post, Pallapu Govardhan is the only leader who has always remained among the people.
- That is why the public themselves are inviting him to contest.
- People are confidently saying that they themselves will ensure his victory.
- Until now, the public representatives have done nothing significant.
- They have failed to solve the problems of Khairatabad.
- Except for dominance politics, they have neglected public issues.

Hyderabad, Neti Dhathri:

When people themselves want a leader and say that the leader who always stays among the people should become their MLA, it clearly shows the immense love and trust they have for that leader. When people believe that their lives will be better if that leader stands by them, it also reflects how much that leader loves the people. Such affection from the public is not something ordinary. Not every politician can earn this kind of admiration.

The one person who has earned people's love through continuous public service and dedication is Pallapu Govardhan. There is hardly anyone in the Khairatabad constituency who does not know him or has not met him. Almost everyone admires him. He is a leader deeply connected with the people. For him, the welfare of poor people is the ultimate goal. He is ready to go to any extent for them and do whatever is necessary.

Whenever he hears about someone in distress, he reaches them even in the middle of the night. He supports them, stands by them, and helps bring light back into their lives. Whether it is an individual problem or an issue affecting an entire locality, Pallapu Govardhan does not step back until the problem is resolved. This is why he has become one among the people of Khairatabad.

Personally, he is known as a controversy-free leader. People describe him as someone who speaks with sincerity and honesty. Leaders across party lines admire him and praise him as a person without enemies. While many politicians spend their time criticizing opponents, Pallapu Govardhan quietly continues his service and remains at the forefront in the hearts of the people.

He has never chased positions or power. He believes public service does not require an official post. Such leaders are what people truly want — leaders who stand in front when it comes to solving public issues.

Over the years, the people of Khairatabad have seen many leaders, supported them, and elected them. But few fulfilled people's expectations. Even without holding office, the service rendered by Pallapu Govardhan surpasses that of many leaders who held positions of power. Many leaders failed to address public issues despite having authority. That is why whenever people in Khairatabad face any problem, they first approach Pallapu Govardhan.

There are many people in Khairatabad who claim to be leaders, but they rarely come forward for public causes. Most focus only on elections and political calculations. They appear before elections, make promises, and disappear afterward. This is why people trust Pallapu Govardhan and look toward his home for solutions.

People now openly say that they themselves will campaign for Pallapu Govardhan. They believe that if he becomes their leader, their lives will improve. They also say that current leaders are ignoring even small public problems.

Khairatabad mainly has three major political parties with strong leadership. However, above all those parties and leaders, people believe Pallapu Govardhan stands ahead because of his public service. Many residents are even saying they will field and elect him as an independent candidate. This itself reflects the affection and confidence people have in him.

Pallapu Govardhan has built a strong support base in every street and household of Khairatabad. He has earned recognition as a leader and servant of the poor. For the last 20 years, he has been continuously among the people, serving society and fulfilling many social responsibilities. He has also played a key role in the Bhagyanagar Utsav Samithi for the past two decades.

He is particularly recognized as a strong BC community leader who works for the welfare of poor people. He is also a Telangana movement activist. During the days of the united Andhra Pradesh, when support for the Telangana movement was weak in Hyderabad, Pallapu Govardhan was one of the few leaders who boldly raised the slogan "Jai Telangana." Many current public representatives never openly supported Telangana at that time, but Pallapu Govardhan strongly voiced the Telangana aspiration from the heart of Hyderabad.

Khairatabad has many poor colonies and slum areas where problems have existed for decades. Current public representatives failed to resolve these issues. Leaders repeatedly promised solutions during elections and forgot about them after winning. That is why people now believe that only Pallapu Govardhan can truly solve the constituency's long-standing issues.

People strongly feel that Khairatabad's development will accelerate under the leadership of Pallapu Govardhan because of his continuous struggles for public causes and his service-oriented mindset. Even leaders from rival parties, though they may not say it openly, internally wish for a socially conscious and service-minded leader like Pallapu Govardhan to succeed.

Despite political differences, Pallapu Govardhan maintains friendly relations with everyone and believes politics should be conducted in a healthy and respectful atmosphere. This is why not only the public, but even supporters from rival parties, hold affection and respect for him.

To listen to and read this news in our NetiDhathri, scan the QR code.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999